ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 16, అక్టోబర్ 2026 16 పేజీలు


సీఎస్‌లో...

# పరిశ్రమలతోనే ప్రాంతీయ అభివృద్ధి

**యువతకు ఉపాధి.. పత్తి రైతులకు న్యాయమైన ధర అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని**

సుజాతనగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: నూతన పరిశ్రమల స్థాపనతో ప్రాంతీయ



# దశాబ్దాలుగా చీకట్లోనే.. ఆదివాసీ పల్లెలు

- ఏడడుగులు కాదు.. ఏడు కిలోమీటర్లు నడిస్తేనే చదువు!
- రోడ్లు లేవు.. విద్యుత్ లేదు.. వైద్యమూ అందదు!
- కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఏవీ?
- వినతులు ఎన్నో.. పరిష్కారం ఏదీ?
- ఆదివాసీ బిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించండి!

భద్రాచలం ప్రభాతవార్త: ఒకవైపు అభివృద్ధి పరుగులు పెడుతున్నా.. మరోవైపు మారుమూల ఆదివాసీ పల్లెల్లో మాత్రం కనీస సదుపాయాలు అందని ద్రాక్షగానే మిగిలాయి. రహదారి లేదు.. విద్యుత్ వెలుగులు లేవు.. తాగునీటి సౌకర్యం అంతంతమాత్రమే.. వైద్యం అందుబాటులో లేదు. చదువుకోవాలంటే కిలోమీటర్ల దూరం నడవాల్సిన దుస్థితి. ఇలా దశాబ్దాలుగా సమస్యలతో సహజీవనం చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు గిరిజన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాలను పరిష్కరించి, తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరుతూ హైదరాబాద్‌లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ కమిషనర్ పి. రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీఎస్‌లో...

# వైద్యం మాటున వేధింపులా?



- ఒక అరెస్ట్‌తో ఆగిపోకూడదు.. ప్రైవేట్ వైద్య రంగంపై నిఘా ఏదీ?
- మహిళా ఫిర్యాదుతో వైద్యుడి అరెస్ట్.. జిల్లాలో చర్చకు దారితీసిన ఘటన
- వైద్యం కోసం వస్తే వేధింపులు ఎదుర్కోవాల్సిందేనా?
- మహిళా రోగుల భద్రతపై ఆందోళన
- ఆరోపణలపై సమగ్ర విచారణ కోరుకుంటున్న ప్రజలు

కొత్తగూడెం, ప్రభాతవార్త: ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో కొందరి ప్రవర్తనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు భరోసా కల్పించాల్సిన వైద్యులే అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు

2వ పేజీలో...

## రక్త పరీక్ష రిపోర్టులు రావా..

# రోగుల అవస్థలు!



16లో..

- ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్‌లో షుగర్ పరీక్షలపై రోగుల ఆవేదన
- తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌లో ప్రతిసారి సిమెన్స్ యంత్ర సమ?
- నిలిచిపోయిన ఇమ్యూనిటి, బయో కెమిస్ట్రీ పరీక్షలు
- అధికారుల నిర్లక్ష్యం రోగులకు శాపమా..

ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త) ఖమ్మం ప్రభుత్వ జనరక ఆసుపత్రుల్లో పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతున్న ప్పటికీ.. క్షేత్రస్థాయిలో కొన్ని సేవలు రోగులకు ఇబ్బం దులు కలిగిస్తున్నాయనే విమర్శలు



వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ల్యాబొరేటరీ పరీక్షలు, రిపోర్టుల జారీలో జాప్యం రోగులను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఖమ్మం నగరానికి చెందిన పేషెంట్ ఈ నెల 5వ

# వైద్యం మాటున వేధింపులా?

## మొదటి పేజీ తరువాయి..

ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ ఫిర్యాదుతో ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడు అరెస్టయి రిమాండ్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో మహిళా రోగుల భద్రత, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పర్యవేక్షణ, ఫిర్యాదులపై చర్యలు వంటి అంశాలు మరోసారి తెరపైకి వచ్చాయి.

### ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఘటన

కొత్తగూడెం విద్యానగర్‌లోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ నాడికూడి శైలేష్ కుమార్ (39)పై ఓ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి అక్టోబర్ 15 తెల్లవారుజామున ఆయనను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో జిల్లాలోని ప్రైవేట్ వైద్య సేవల తీరుపై చర్చ మొదలైంది.

### బయటకు రాని ఫిర్యాదులు ఇంకెన్ని?

జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వైద్యుల ప్రవర్తనపై మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే చర్చ వినిపిస్తోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్రంగా నిర్ధారితమైన వివరాలు అందుబాటులో లేవు. పరువు, కుటుంబ పరిస్థితులు, సామాజిక ఒత్తిళ్ల కారణంగా కొందరు బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెనుకడుగు వేస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రోగులు ఒంటరిగా వైద్య సేవలు పొందే సందర్భాల్లో వారి భద్రతకు ఎలాంటి హామీ ఉందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించలేం. ప్రతి ఫిర్యాదుపైనా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. ఒక ఘటన ఆధారంగా వైద్య వృత్తి మొత్తాన్ని తప్పుబట్టడం ఎంతవరకు సరికాదో, ఫిర్యాదులను నిరక్ష్యం చేయడం కూడా అంతే తప్పు.

### ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలు ఏమవుతున్నాయి?

ప్రైవేట్ ఆసుపత్రుల్లో మహిళా రోగుల భద్రతకు సంబంధించి అమలవుతున్న నిబంధనలు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, సిబ్బంది బాధ్యతలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రులలో రోగుల గోప్యతకు భంగం కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా? మహిళా రోగులకు ఫిర్యాదు చేసేందుకు సురక్షితమైన వ్యవస్థ ఉందా? ఫిర్యాదులు అందినప్పుడు ఆసుపత్రి యాజమాన్యాలు, సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తున్నారు? అనే అంశాలపై సమీక్ష జరగాల్సి ఉంది. సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు ఆసుపత్రుల సాధారణ ప్రాంతాల్లో భద్రతకు తోడ్పడవచ్చు. అయితే వైద్య పరీక్షలు నిర్వహించే గదుల్లో రోగుల గోప్యతకు భంగం కలగకుండా జాగ్రత్తలు తప్పనిసరి. మహిళా సిబ్బంది అందుబాటు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, అవసరమైన సందర్భాల్లో పోలీసుల జోక్యం వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలి.

### వైద్యులందరినీ ఒకే గాటన కట్టలేం.. తప్పు చేసిన వారిని వదలలేం!

వైద్య వృత్తి సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైనది. ఎంతోమంది వైద్యులు అంకితభావంతో రోగులకు సేవలందిస్తున్నారు. అలాంటి వృత్తిలో కొందరిపై వచ్చే తీవ్రమైన ఆరోపణలను తేలికగా తీసుకోవడం సరికాదు. అదే సమయంలో, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరినీ విచారణకు ముందే దోషులుగా నిర్ధారించడం కూడా న్యాయసమ్మతం కాదు. మహిళల భద్రతకు భరోసా కల్పించడం, బాధితుల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించడం, ఆరోపణలపై వేగంగా నిష్పక్షపాత విచారణ జరపడం అధికారుల ప్రాధాన్యత కావాలి. జిల్లాలో ఇలాంటి ఫిర్యాదులు ఏవైనా నమోదయ్యాయా? వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగుల భద్రతకు సంబంధించి తనిఖీలు జరుగుతున్నాయా? అన్న అంశాలపై సంబంధిత శాఖలు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### ఒక కేసు.. ఎన్నో ప్రశ్నలు!

చుంచుపల్లి ఘటనలో చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ కేసు వెలుగులోకి తెచ్చిన అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలి. బాధిత మహిళకు న్యాయం జరగడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసు కోకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. వైద్యం కోసం ఆసుపత్రి గడప తొక్కే మహిళకు చికిత్సపై నమ్మకం ఉండాలి.. తన భద్రతపై భయం కాదు! ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత వైద్య వ్యవస్థతోపాటు పర్యవేక్షణ అధికారులపైనా ఉంది.




## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### ప్రజావాణిలో నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం అక్టోబర్ 15, ప్రభాతవార్త**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుకొని వాటిని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయిదయానంద్ ల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెల్లి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసే ఉద్దేశంతో ప్రతి గురువారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీనరసింహారావు, కిలారు అనిల్ కుమార్, పాటి నర్సయ్య, కొట్టె రాజశేఖర్, దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో కృష్ణవేణి విద్యార్థికి అవార్డు

### కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 15, ప్రభాతవార్త:**




ఢిల్లీలోని భారత మండపం ప్రాంగణంలో అక్టోబర్ 12 నుండి 14 వరకు "ఇన్ స్పైర్ మానక్ " పథకం కింద నిర్వహిస్తున్న అఖిలభారత జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం కృష్ణవేణి కాలేజీ విద్యార్థికి కొల్లు మహేందర్ (ఎంపీసీ మొదటి సంవత్సరం)కి కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ చేతుల మీదుగా అవార్డు అందజేయబడింది. విద్యార్థి కొల్లు మహేందర్ రూపొందించిన "ప్రమాదాలను నిరోధించే ఆరోగ్య హెచ్చరికలతో కూడిన స్టీరింగ్" వినూత్న ప్రాజెక్టు న్యాయ నిర్ణేతల ఎదుట ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా డ్రైవర్ ఆరోగ్య పరివేక్షణ, ఆల్కహాల్ గుర్తింపు, నిద్రమత్తు హెచ్చరికలు, అత్యవసర డోర్ ఆపరేషన్ అడ్డంకుల గుర్తింపు మిళితం చేసే ఒక సమీకృత వ్యవస్థ ద్వారా ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడం బస్సు ప్రమాదాలను తగ్గించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టు ద్వారా దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎదుర్కొంటున్న వేలాది రోడ్డు ప్రమాదాలను నిరోధించే అవకాశం ఉన్నందున ఈ ప్రాజెక్టు వీక్షకులందరికీ ఎంతగానో ఆకట్టుకొని రూపొందించిన విద్యార్థి మహేందర్ ను పలువురు ప్రశంసించారు. కృష్ణవేణి కాలేజీ యాజమాన్యం ఎం కోటేశ్వరరావు, జి. జగదీష్, యార్లగడ్డ వెంకటేశ్వర రావు కాలేజీ ప్రిన్సిపల్ మోడెం వెంకన్న, అకాడమిక్ డీన్స్ ఏలూరి వంశీకృష్ణ, ఎం. లక్ష్మీనారాయణ, ఏవో ఎన్ . నిరంజన్ కొల్లు మహేందర్ ను అభినందించారు.

## కూసుమంచిలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభం

**కూసుమంచి అక్టోబర్ 15 (ప్రభాతవార్త ) :**





కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్యాలయంను గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్, చీఫ్ సెల్స్ మేనేజర్ రామారావు, సెల్స్ మేనేజర్ పెంద్ర అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ హాఫీజుద్దీన్, మాజీ ఏఎంసీ చైర్మన్ సెట్రామ్ నాయక్, సర్పంచ్ బొంగా నాయక్, నాయకులు వీరభద్రం, కొండా శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సంఘం మండల బాధ్యులు జర్పుల భద్రునాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ హాజరై నూతన కార్యాలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండల ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య బీమా సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా సెల్స్ మేనేజర్ పెంద్ర అంజయ్య అండ్ టీమ్, ఈ కార్యాలయం పనిచేస్తుందన్నారు. కొత్త, రెన్యూవల్ పాలసీల సేవలు ఈ కార్యాలయం నుంచి కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు ఆడేపు శివ, వడ్డియా బాలక్రిష్ణ, చెక్కల నాగస్వర్ణ, సురేష్, పోశం రామారావు, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు పెళ్లి

**కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

గత కొంతకాలంగా ప్రేమించుకుని ప్రేమ పెళ్లికి సిద్ధమైన తరుణంలో పెద్దలు ప్రేమ పెళ్లికి నిరాకరించడంతో ప్రియురాలు ప్రేమికుడి ఇంటి వద్ద ఆందోళనకు దిగింది. వివరాల్లోకి వెళ్లితే కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన బానోత్ కళ్యాణ్, అదే గ్రామానికి చెందిన మాలోత్ శాంతి గత కొంతకాలంగా ప్రేమించుకు న్నారు. ప్రేమ పెళ్లి కి పెద్దలు అభ్యంతరం తెలపడంతో ప్రియురాలు పోలీసులను ఆశ్రయించింది. కామేపల్లి పోలీసులు ప్రేమ జంటకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం తాళ్లగూడెం గ్రామం లోని తిరుపతమ్మ దేవాలయం వద్ద పెద్దల సమక్షంలో ప్రేమ జంటకు గురువారం వివాహం జరిపించారు. దీంతో ప్రేమ జంట ఒకటైంది.



# రంగాపురం వద్ద లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి..

### దర్యాప్తు కోరుతూ సోదరుడి ఫిర్యాదు

**పాల్వంచ, అక్టోబర్ 15,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం సమీపంలో ఓ లారీ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు వివరాల ప్రకారం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్‌పూర్‌కు చెందిన నఖత్ రామ్ (41) గత కొన్ని నెలలుగా మోతీలాల్ జైన్‌కు చెందిన లారీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 12న ఎన్ఎండీసీ నగర్‌నార్ నుంచి హెచ్ఆర్ కాయిల్స్ లోడుతో తమిళనాడుకు బయలుదేరిన ఆయన, తిరుగు ప్రయాణంలో ఖాళీ లారీతో జగదల్‌పూర్‌కు వస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగాపురం ప్రాంతంలో లారీ చాలాసేపు నిలిచిపోయినట్లు జీపీఎస్ ద్వారా లారీ యజమాని గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం పలుమార్లు ఫోన్ చేసినా డ్రైవర్ స్పందించకపోవడంతో పాల్వంచకు చెందిన తన పరిచయస్తులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, లారీలో నఖత్ రామ్ మృతిచెంది ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.నఖత్ రామ్ గుండెపోటుతో మృతి చెందినట్లు అనుమానం ఉన్నప్పటికీ, అసలు కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలు వెలికితీసి తమకు న్యాయం చేయాలని మృతుడి సోదరుడు నారాయణ్ రాయ్ పాల్వంచ రూరల్ పోలీసులను కోరారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## తల్లాడకు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ మంజూరు చేయండి

### మలిదశ ఉద్యమకారుడు డి ఆర్ కే రాజు విజ్ఞప్తి

**తల్లాడ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఆరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో తల్లాడ కు ఓ కోర్టు మంజూరు చేయాలని మలిదశ ఉద్యమకారుడు డి ఆర్ కే రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తల్లాడ మండల ప్రజలు కోర్టుకు వెళ్లాలంటే 43 కిలోమీటర్ల దూరం ఉన్న మధిరకు వెళ్లాల్సి ఉందని ఏన్కూరు మండల ప్రజలు సత్తుపల్లి వెళ్లాల్సి ఉందని ఏన్కూరు వైరా కల్లూరు మండలాల ను కలిపి తల్లాడ లో కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు అలాగే తల్లాడకు ప్రభుత్వ కళాశాల కూడా మంజూరు చేయాలని డి ఆర్ కే రాజు విజ్ఞప్తి చేశారు

## లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరణ

**తల్లాడ అక్టోబర్ 15 ప్రభాతవార్త**



తల్లాడ లోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల పురస్కరించుకొని ఐదో రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాధారపుచంద్రశేఖర్ కనకదుర్గ పొన్నం శ్రీకాంత్ మోనికలు అలంకరణలో పాల్గొనగా లగడపాటి నెహ్రూ మాధవిలు పర్యవేక్షించారు

## అన్నారుగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ అక్టోబర్ 15 ప్రభాతవార్త**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పలు కుటుంబాలను గురువారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన బలగాని మియా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు వీరనారాయణ, కేశవులు, దిలీప్ లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. అనంతరం తాళ్లూరి ఈశ్వరమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులు తాళ్లూరి బుల్లిరాములును పరామర్శించి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, నాయకులు మదార్, ఇస్నపల్లి పిచ్చయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వైద్యం పేరుతో మహిళకు వేధింపులు

### వైద్యుడిపై కేసు నమోదు.. అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు



**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

వైద్యం పేరుతో తనను వేధింపులకు గురిచేశాడని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యుడిపై చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్న నాడికూడి శైలేష్ కుమార్ (39)పై బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. దీంతో చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 114/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 15వ తేదీ తెల్లవారుజామున విద్యానగర్ కాలనీ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## మిమిక్రీ కళాకారుడు కృష్ణారావుకు సత్కారం



**కామేపల్లి,అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ 60 వ,పుట్టినరోజు వేడుకల సందర్భంగా సాంస్కృతిక, సాహిత్య కారులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ అధికార ప్రతినిధి అయిన కవి,రచయిత,మిమిక్రీ కళా కారుడు అయిన కొత్తపల్లి కృష్ణారావు ను “గజల్ చారిటబుల్ ట్రస్ట్ భారతీయ విద్యాభవన్, గుంటూరు వారి ఆధ్వర్యంలో ఘనంగా గజల్ శ్రీనివాస్,శివ యోగి చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది. గజల్ చారిటబుల్ ట్రస్ట్ వారి పతకం, జ్ఞాపిక, శాలువాతో కృతజ్ఞతా పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా కృష్ణారావు ను దక్షిణ భారత హిందీ ప్రచార సభ అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, అవనిగడ్డ శాసన సభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నంది అవార్డు గ్రహీత సాధనాల వేంకట స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు బుక్కా సత్యనారాయణ తదితరులు కృష్ణారావు ను అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా తయారీదారుకు రూ 25 వేలు జరిమానా



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15:**

బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి గుడుంబా తయారీకి పాల్పడిన వ్యక్తికి పినపాక తహసీల్దార్ రూ 25,000 జరిమానా విధించినట్లు గురువారం మణుగూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం... పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన మాలోత్ ముద్దుకృష్ణ గతంలో గుడుంబా తయారు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డాడు. అప్పట్లో అతనిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ వద్ద బైండ్ ఓవర్ చేశారు. అయితే, ఆ నిబంధనలను ఉల్లంఘిస్తూ అతడు మళ్ళీ గుడుంబా తయారీకి పాల్పడటంతో ఎక్సైజ్ సిబ్బంది పట్టుకొని కేసు నమోదు చేశారు.

అనంతరం నిందితుడిని పినపాక తహసీల్దార్ ముందు హాజరుపరచగా, బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను రూ 25,000 జరిమానా విధించారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని, బైండ్ ఓవర్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

## మణుగూరులో వ్యక్తి ఆత్మహత్య

**మణుగూరు, ప్రభాతవార్త,అక్టోబర్ 15:**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామానికి చెందిన బానోత్ సక్రు (38) మద్యం మత్తులో గురువారం ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం.. సక్రు భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి కాపురానికి రాకపోవడంతో కొంతకాలంగా తీవ్ర మనస్థాపంలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడు.

మృతుని తల్లి బానోత్ బుల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు మణుగూరు ఎస్సై నగేష్ తెలిపారు.

## రంగాపురం వద్ద లారీ డ్రైవర్ మృతి గుండెపోటుతో చనిపోయి ఉంటాడని కుటుంబ సభ్యుల అనుమానం

**పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రంగాపురం సమీపంలో లారీ డ్రైవర్ నఖత్ రామ్ మృతి చెందాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జగదల్‌పూర్‌కు చెందిన నఖత్ రామ్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 12న లోడుతో తమిళనాడుకు బయలుదేరిన ఆయన, మార్గమధ్యలో లారీ మార్చుకుని ఖాళీ లారీతో తిరుగు ప్రయాణమయ్యాడు. రంగాపురం వద్ద లారీ చాలాసేపు నిలిచిపోవడంతో జీపీఎస్ ద్వారా గుర్తించిన యజమాని, కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందన రాలేదు. దీంతో స్థానికుల సహాయంతో లారీ వద్దకు వెళ్లి చూడగా నఖత్ రామ్ మృతి చెందినట్లు గుర్తించారు. గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని అతని సోదరుడు నారాయణ్ రామ్ అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.




## వైద్య చికిత్సలకు ఆర్థిక సహాయం

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 15)**



దుమ్ముగూడెం మండలం రేగుంట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పాయం విష్ణు మమత దంపతుల శిశువు సతీష్ కుమార్ అనే 12 నెలల బాబు పుట్టినప్పటి నుంచి హైడ్రోసెఫాలస్ మరియు హైడ్రోసిల్ వ్యాధులతో బాధపడుతున్నాడు హైడ్రోసెఫాలస్ అంటే తలలో నీరు ఉండటం గతంలో బాబు తలకి కుటుంబ సభ్యులు శస్త్రచికిత్స చేయించారు హైడ్రోసిల్ అంటే వృషణాల వాపు వృషణాలు వాపు పెరిగి కిందకి దిగాయి ఈ రెండు వ్యాధులతో బాబు బాధపడుతున్నాడు రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం అప్పు చేసి శస్త్రచికిత్స చేయించారు మళ్ళీ కొంతకాలానికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని సంబంధిత వైద్యులు సూచించారు వారి పరిస్థితిని గమనించిన స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ గౌరవ సభ్యుడు సోందె నర్సింహారావు నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్ళడంతో స్పందించిన నిర్వాహకులు పూర్తి వాస్తవాలు తెలుసుకుని బాధిత కుటుంబంతో మాట్లాడి ధైర్యం చెప్పి వారి బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ గౌరవ సభ్యులందరి తరపున బాబు యొక్క వైద్య ఖర్చుల నిమిత్తం 2000/రూ చిరు సాయం ఆ కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా యూట్యూబర్ మడివి సంజు మాట్లాడుతూ ప్రతి మనిషి మానవత్వంతో ఆపదలో ఉన్న వారికి చేతనైన సాయం చేయాలని అభాగ్యులకు అండగా నిలబడదాం మానవత్వాన్ని కాపాడుదాం సమాజమే కుటుంబం ప్రజలే కుటుంబ సభ్యులు అంటూ బిఎల్ఎఫ్ ఉద్దేశాన్ని గుర్తు చేశారు

## శ్రీ లలిత త్రిపుర సుందరీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనం

**దుమ్ముగూడెం: ప్రభాత వార్త (అక్టోబర్ 15)**

దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ ఆత్మారామ చంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5 వరోజు గురువారం అమ్మవారు శ్రీలలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు దుమ్ముగూడెం గ్రామస్తులు గోర్స లక్ష్మణ్ రావు విజయలక్ష్మి దంపతుల కుమారుడు గోర్స అశోక్ కుమార్ లావణ్య, వారి కుమారుడు జస్వంత్ కుమార్తె అమూల్య జ్యోత్స్న కుటుంబ సభ్యులు ఇచ్చిన పట్టు చీరతో అమ్మవారిని అలకరించి కుంకుమ పూజ అర్చన పుష్పాభిషేకం గోత్ర నామాలతో వేద పండితులు కొంపల్లి, సత్యనారాయణ మూర్తి వేద మంత్రాల తో పూజలు నిర్వహించారు లలిత త్రిపుర సుందరీదేవి రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు దుమ్ముగూడెం గ్రామానికి చెందిన భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. దసరా మహోత్సవాల కమిటీ సభ్యులు మహిళలు ముత్తైదువులు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు



## వ్యక్తి గత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

**సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి**

**లక్ష్మీపురంలో ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే, బతుకమ్మ సంబరాలు**

**చేతుల పరిశుభ్రతపై అవగాహన**

**మహిళలకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



వ్యక్తి గత పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది అని సర్పంచ్ బాదం వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఐటీసి అనుబంధ సంస్థల సహకారంతో గురువారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యారం పున్నారెడ్డి, వార్డు సభ్యులు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహిస్తున్న నేపథ్యంలో చేతుల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పరిశుభ్రమైన అలవాట్లను పాటించడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా పండుగ ఘనంగా నిర్వహిస్తారు అని అన్నారు. అనంతరం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి, వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు స్టీల్ వాటర్ బాటిళ్లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఐకేపీ సీసీ లీలావతి, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, యువతతో పాటు ఐటీసీ బంగారు భవిష్యత్తు వాష్ ఇన్‌స్టిట్యూట్ బృంద సభ్యులు ప్రమోద్ గౌడ్, అపర్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో సిసి కెమెరాలు వ్యవస్థ ప్రారంభం

**దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి అరుణ్ కుమార్**

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 15)**



భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ గురువారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించారు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగరం ములకపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ నుంచే పర్యవేక్షించే విధంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు నేరాల నియంత్రణకు నేరాల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారుగ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టవచ్చని ఆయన తెలిపారు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన వ్యాపారులను ఈ సందర్భంగా డీఎస్పీ సన్మానించి అభినందించారు ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరిస్తూ గ్రామాల్లో నేరాల నివారణకు ప్రజలు, వ్యాపారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ప్రజల సహకారంతో గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు పరిసరాలను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు అధికారులు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య ఎస్ఐ జగన్మోహన్ చారి పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కామాక్షి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సారపాకలో వైభవంగా 21వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు**

**సుమారు 2,000 మందికి అన్నప్రసాద వితరణ**

**సారపాక, ప్రభాతవార్త:**



సాకేతపురి సారపాకలో వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు కామాక్షి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, వివిధ రకాల పుష్పాలతో పుష్పార్చనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా వర్తక సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, భక్తుల సహకారంతో ఈ ఏడాది 21వ వార్షికోత్సవాన్ని కూడా వైభవంగా నిర్వహిస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టితో తయారు చేసిన అమ్మవారి విగ్రహాన్ని మండపంలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అన్నప్రసాద వితరణలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మోదుగు ఆకులతో తయారు చేసిన ప్లేట్లు, స్టీల్ గ్లాసులను వినియోగిస్తున్నట్లు వివరించారు. అమ్మవారి సన్నిధిలో భక్తిభావాన్ని పెంపొందించేలా భగవద్గీత ప్రవచనాలు, లలితా సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. శాకంబరీ అలంకరణలో అమ్మవారికి సమర్పించిన కూరగాయలను వినియోగించి గురువారం సుమారు 2,000 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు, మహిళలు, భవానీలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీశ్రీశ్రీ దేవి నవరాత్రుల వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.వి. సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు ఎస్. వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వై. కామేశ్వరరావు, కార్యదర్శి ఏ. శివశేఖర్, ప్రధాన కోశాధికారి కె. గోపి కిషోర్, కోశాధికారి జె. గోవర్ధన్, ఆర్గనైజర్ కమల్ సాహు, గౌరవ అధ్యక్షులు ఏ. సత్యనారాయణ, గౌరవ సలహాదారులు కె. అంకిరెడ్డి, పి. నాగభూషణ శాస్త్రి, ఎస్. శశాంక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏడు సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు

**జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య**

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 15: (ప్రభాతవార్త)

వానాకాలం 202627 ధాన్యం కొనుగోలు సీజన్ అక్టోబర్ 2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏడు గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాలను ప్రోత్సహిస్తూ, ఆయా రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సక్రమంగా అందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొనుగోలు సమయంలో ధాన్యం రకాన్ని సక్రమంగా గుర్తించి, అర్హులైన రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం రకాలను గుర్తించడంలో నైపుణ్యం కలిగిన కనీసం ఒక సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశించిందని, నియమితులయ్యే సిబ్బందికి వ్యవసాయంలో బి.ఎస్సీ లేదా డిప్లొమా



విద్యార్హతతో ఉండేలా చూడనున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ విధుల్లో పాల్గొనే అర్హత కలిగిన సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారితోషికం అందింస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి లను సంప్రదించవచ్చన్నారు. నియమిత సిబ్బంది ధాన్యం కొనుగోలు సంస్థలకు సహకరిస్తూ, ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియలో భాగస్వాములవుతారని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## కురాకులకు పరామర్శ

ఖమ్మం అక్టోబర్ 15, ప్రభాత వార్త:



కురాకుల ను పరామర్శించిన బహుజనకులాల సమన్వయ నాయకులు. అనారోగ్యానికి గురై తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం ను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాలకృష్ణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుబొమ్మా రాజేశ్వర రావు, గౌడ సంఘం నాయకులు కత్తి నెహ్రూ లు పరామర్శించారు. ఈ సందర్భం గా కృష్ణ మాట్లాడుతూ నాగభూషణం త్వరితగతిన కోలుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. నాగ భూషణం కు ధైర్యం చెప్పారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

రఘునాథపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 14:




మండల కేంద్రంలోని పాపటపల్లి హనుమాన్ గుడి సెంటర్లో గురువారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొనకంచి సుధాకర్ అధ్యక్షతన బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మకు అవసరమైన బంతిపూలను ఉచితంగా పంపిణీ చేశారు. అందంగా బతుకమ్మలను అలంకరించి తీసుకొచ్చిన ఐదుగురు మహిళలకు చీరలను బహుమతిగా అందజేశారు. మహిళలు బతుకమ్మ పాటలు, ఆటపాటలతో సందడి చేయడంతో హనుమాన్ గుడి సెంటర్లో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి సుందర్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యూరి ద్రాక్షావతి వెంకట నారాయణ, ఉపసర్పంచ్ లక్ష్మి ్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన దేవాలయ వార్షికోత్సవం

రఘునాథపాలెం, ప్రభాతవార్త అక్టోబర్ 14

మండల కేంద్రంలో రఘునాథపాలెంలోని జపమాల మాత దేవాలయ వార్షికోత్స వాన్ని విచారణ కర్తలు ఫాదర్ అగస్టిన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రార్ధన కూటమిలో ముఖ్యఅతిథిగా ఫాదర్ జానేష్ గారు పాల్గొని ప్రసంగిస్తూ ఏసుప్రభు యొక్క మాతృమూర్తి అయిన మరియమాతను కొనియాడడం వలన మన జీవితంలో గొప్ప ఆశీర్వాదాలు అందుకునే కుటుంబాలుగా వెలుగొందుతారని మరియు మేరీమాత మధ్యస్థ ప్రార్ధన ద్వారా తల్లి యొక్క దీవెనలు ప్రతి ఒక్కరూ అందుకోవాలని పిలుపునిచ్చారు జపమాల యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేశారు అన్ని కీడులు నుండి, సాతాను శక్తులు శక్తుల నుండి, కుటుంబ ఆర్థిక సమస్యల నుండి, ప్రతి ఒక్క సమస్యకు జపమాల ప్రార్ధన సహాయము ద్వారా మనం విడుదల పొందవచ్చు అని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆ యొక్క దేవాది దీవెనలు మరియు మరియతల్లి యొక్క ఆశీర్వాదాలు వచ్చినటువంటి ప్రతి కుటుంబమునకు ప్రతి ఒక్కరికి ఆశీర్వాదకరంగా ఉండాలని ఆయనతోపాటు వివిధ ఫాదర్ లు ప్రజల యొక్క తలంపు ఉద్దేశాల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏబివైఎఫ్ అధ్యక్షులు కోల నవీన్ కుమార్ మరియు రేవా ఫాదర్స్ అల్లం జోజి రెడ్డి, అంతోని స్వామి, మేదర జయరాజు, కల్లోజి రాజు, డేవిడ్, కార్తీక్ సిస్టర్స్ మేరీ ఉపదేశులు నాగరాజు మరియు సంఘస్తులు మరియదల సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పెన్షన్ దరఖాస్తులు పరిశీలన

**దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జెడ్ పి సిఈఓ నాగలక్ష్మి**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 15)



అర్హులకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించేందుకు జడ్పి సీఈవో నాగలక్ష్మి ్మ గురువారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి క్షేత్రస్థాయిలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్దిదారుల నుండి పెన్షన్ దరఖాస్తులను స్వీకరించింది దీంతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వద్దకు దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల చిన్ననల్లబెల్లి ములకపాడు లక్ష్మీ ్మనగరం రేగుబల్లి తదితర మండలాల్లో జడ్పి సీఈవో నాగలక్ష్మి ్మ పర్యటించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వద్దకు వెళ్లారు స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ కార్యదర్శులు తో కలిసి వెళ్లి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించారు అర్హులకు పెన్షన్లు అందేలా చర్యలు చేపడుతామని ఈ సందర్భంగా సీఈవో తెలిపారు

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

**వీకేసీమ్ పీవో శంకర్‌కు నిరుద్యోగ యువత వినతి**

రుద్రంపూర్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :

సింగరేణి వీకేసీమ్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు రానున్న రెండో దశలో చేపట్టే ఉద్యోగ నియామకాల్లో మొదటి ప్రాధాన్యం కల్పించాలని యువకులు కోరారు. ఈ మేరకు వీకేసీమ్ పీవో శంకర్‌ను కలిసి తమ విజ్ఞప్తిని తెలిపారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సొదా కన్స్ట్రక్షన్స్ యాజమాన్యంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపురం, పెనగడప, ధన్‌బాద్, రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.



## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి

# దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 15: (ప్రభాతవార్త)

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎస్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అందించే ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు, వృత్తిపరమైన పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు.!! ఆటోమోటివ్ సర్వీస్ అడ్వైజర్ లో 30 ఖాళీలున్నట్లు, స్త్రీ, పురుషులు అర్హులని, ఏదైనా డిగ్రీ / బీటెక్ / బీఈ / డిప్లొమా / ఇంటర్ ఉత్తీర్ణత పొందిన వారు, 19 నుండి 28 సంవత్సరాలు వుండాలని తెలిపారు.!! ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ లోనూ 30 ఖాళీలున్నట్లు, స్త్రీ, పురుషులు అర్హులని, ఏదైనా డిగ్రీ / బీటెక్ / బీఈ/ డిప్లొమా / ఇంటర్ ఉత్తీర్ణత పొందిన, 19 నుండి 28 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. పై ఖాళీలతో పాటు, ఆటోమోటివ్ స్పేర్స్ పిక్కర్ లో 15 ఖాళీలు ఉన్నట్లు , ఐటీఐ లేదా ఇంటర్ పాస్ అయిన వారు, టెలి కాలర్ ఎగ్జిక్యూటివ్స్ లో 15 ఖాళీలు ఉన్నట్లు, ఇంటర్ లేదా డిగ్రీ పాస్ అయిన వారు, యాక్సెసరీస్ ఎగ్జిక్యూటివ్స్ లో 10 ఖాళీలు ఉన్నట్లు, ఎస్ఎస్ సి లేదా ఐటీఐ పాస్ అయిన వారు అర్హులని,ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 15,000 నుండి రూ. 18,000 వరకు వేతనం అందుతుందని, శిక్షణా సమయంలో ఉచిత శిక్షణ, ఉచిత భోజనం, వసతి కల్పించబడతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు కోర్సు వివరాలు, అర్హతలు, శిక్షణ వ్యవధి మరియు నమూనా ప్రక్రియల కోసం తమ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 17 న (శనివారం) వివిసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ముస్తాఫానగర్, ఖమ్మం నందు నేరుగా హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి అన్నారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఇతర వివరాల కోసం హెచ్ఆర్ ఫోన్ నంబర్లు 7729992061, 926260743 ను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## జగన్నాధపురం పీహెచ్‌సీ,వెంగళరావు నగర్ సబ్‌సెంటర్‌లో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు

### పరిశుభ్రత,శ్రమదానం,వ్యర్థాల నిర్వహణపై కీలక ఆదేశాలు

**పాల్వంచ,అక్టోబర్ 15,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), వెంగళరావు నగర్ ఆరోగ్య ఉపకేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ తుకారామ్ రాథోడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లు, ఇతర పత్రాలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని డీఎంహెచ్‌ఓ సూచించారు. ప్రతి కేంద్రంలో శ్రమదానం నిర్వహించి, ముందు-తర్వాత తీసిన ఫొటోలను సంబంధిత అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆసుపత్రి



ప్రాంగణాలు, రోగులు వేచి ఉండే ప్రాంతాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, ప రిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో వినియోగంలో లేని నిరుపయోగ వస్తువులు, వ్యర్థ పదార్థాలను గుర్తించి జాబితా రూపొందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యర్థాల నిర్వహణ కమిటీ ద్వారా వాటిని పారదర్శకంగా తొలగించడం లేదా విక్రయించే చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన వస్తువులను క్రమబద్ధంగా అమర్చుకుని, రికార్డుల నిర్వహణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వెంగళరావు నగర్‌లో నిర్మించిన నూతన సబ్‌సెంటర్ భవనాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌ఓ, భవనానికి చేరుకునే అప్రోచ్ రోడ్డు సమస్యపై అధికారులతో చర్చించారు. గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు తదితరులు సులభంగా ఆరోగ్య సేవలు పొందేలా రాకపోకల మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు,క ార్పొరేటర్‌తో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో నాణ్యమైన వైద్య సేవలతో పాటు మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, వ్యర్థాల క్రమబద్ధమైన తొలగింపుపై సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ తుకారామ్ రాథోడ్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఈ సూచనలను అమలు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ తనిఖీలలో డాక్టర్ మెహర్ ఉన్నిషా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్థిక సాయం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:**



మండలంలోని పుట్టకోట, పాపకొల్లు గ్రామాలకు చెందిన కార్మికులను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) నాయకులు గురువారం పరామర్శించారు. పుట్టకోట గ్రామానికి చెందిన కార్మికుడు బల్గూరి నరసింహారావు ప్రమాదానికి గురై గాయపడటంతో అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 6 వేలు ఆర్థికసాయం చేశారు. పాపకొల్లు గ్రామానికి చెందిన నిమ్మటూరి రాము కార్మికునికి ప్రమాదవశాత్తు చేయి విరగడంతో రూ 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్మికుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుడిమెట్ల సీతయ్య, కరీముల్లా, నరసింహారావు, చింతపట్ల కృష్ణ, పురేటి సత్యనారాయణ, మోటపోతుల కృష్ణ, బట్టు నరసింహారావు, కాశిమల్ల కిరణ్, కాంతారావు, రాంబాబు, బల్గూరి ముత్తయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### ముర్రేడు వాగు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎంపీడీవో సుస్మిత

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



సద్దుల బతుకమ్మ సందర్భంగా శ్రీనగర్ బతుకమ్మ ఘాట్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చే మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని లక్షీ ్మదేవిపల్లి ఎంపీడీవో సుస్మిత అధికారులను ఆదేశించారు. బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లను బతుకమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ కోనేరు పూర్ణచందర్‌రావు, సర్పంచ్ బానోత్ రాణి, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యుడు లగడపాటి రమేష్‌చంద్‌తో కలిసి ఆమె పరిశీలించారు. శ్రీనగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉత్సవ కమిటీ సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతీల సిబ్బంది, కార్యదర్శులు పాల్గొననున్న నేపథ్యంలో అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముర్రేడు వాగు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీవో సాంబయ్య, శ్రీనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ పాల్గొన్నారు.



## అన్నదానమే అన్ని దానాల్లోకెల్లా మిన్న

### అమ్మ దయతో లోకమంతా సుభిక్షంగా ఉండాలి: కొత్వాల

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



అన్నం అమ్మ స్వరూపమని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని పాతకొత్తగూడెంలో టీం వారాహి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో అన్నదానం చేయడం భక్తితో కూడిన సేవ అని, అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పడాల ఆకాంక్ష, కొత్వాల విమలాదేవి, భీమా శ్రీవల్లి, నాయకులు మేకల ప్రకాశరావు, జునుమాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి. విజయ కుమారి

**చంద్రుగొండ ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా డి. విజయకుమారి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళల భద్రత, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల సహకారంతో చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తామని ఎస్సై డి. విజయకుమారి తెలిపారు.



### కొత్తగూడెం-ఖమ్మం రహదారిని

# జాతీయ రహదారిగా ప్రకటించాలి

### ప్రమాణాలకు అనుగుణంగా విస్తరించాలి..
### పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేయాలి
### ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్

**కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



కొత్తగూడెం-ఖమ్మం రహదారిని తక్షణమే జాతీయ రహదారిగా ప్రకటించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా విస్తరించి అభివృద్ధి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మార్గం అభివృద్ధి కోసం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు కేంద్ర మంత్రికి వినతిపత్రాలు అందజేసినట్లు గురువారం విలేకరులకు వెల్లడించారు. సింగరేణి కాలరీస్ సంస్థ (ఎస్‌సీసీఎల్), కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) వంటి భారీ పరిశ్రమలతో పాటు బొగ్గు, విద్యుత్ సంబంధిత రవాణా, వ్యాపార వాణిజ్య అవసరాలకు ఈ రహదారి అత్యంత కీలకమని కూనంనేని పేర్కొన్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలకు సైతం ఈ మార్గమే ప్రధాన ఆధారమన్నారు. రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తే ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రోడ్డు భద్రత మెరుగుపడు తుందని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఊతం లభించడంతో పాటు ప్రజలకు విద్య, వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రాంత అభివృద్ధి, ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనపై ప్రాధాన్యతతో స్పందించాలని, అవసరమైన నిధులు కేటాయించి రహదారి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కూనంనేని కోరారు.

# అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో భరోసా

## స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం





గుండాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త

: అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో ఇందిరమ్మ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని పినపాక శాసనసభ్యులు, ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం గుండాల రైతు వేదిక లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకోవడం, పేద కుటుంబాలకు భరోసా కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాల సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పేద కుటుంబాల అభ్యున్నతికి తోడ్పడటం, గ్రామాల ౖఅభివృద్ధికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, హౌసింగ్ ఏఈ రాజేష్, ఏవో వెంకటరమణ, ఎంపీవో త్రిలోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పొంబోయిన ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్కే ఖదీర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊకె బుచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధార అశోక్, పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు, రోళ్లగడ్డ సర్పంచ్ బూక్య మంగమ్మ, శెంబునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత, శెట్టుపల్లి సర్పంచ్ ఢిల్లీ వసంతరావు, దామరతోగు సర్పంచ్ కల్తి కృష్ణారావు, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, మండల నాయకులు ఎస్కే అబ్దుల్ నభి, వంకుడోత్ బీకోజీ, బూక్య శ్రీను, ఎస్కే వాజీద్ పాషా, ఎస్కే కాసీం, పొలెబోయిన బాబురావు, వంకుడోత్ రమేష్, ఎస్కే ఇశ్రార్, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్, ఈసం చంద్రయ్య, జాటోత్ వీరన్న, బానోత్ నరేందర్, బోడ వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మకు నివాళులర్పించిన నాయకులు..

తల్లాడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన తాళ్లూరి బుల్లి రాములు మాతృమూర్తి ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి) హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు మారెళ్ళ దేవేంద్ర రావు, పేరసాని నరసింహారావు, పులి వెంకట నరసయ్య, వార్డు మెంబర్లు సూదా హనుమంతరావు, రాచబంటి వంశీ, రేగళ్ల సత్యం, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, పాల్గొన్నారు.

# టేకు చెట్ల నరికివేతపై సమగ్ర విచారణ జరపాలి

## బీఆర్ఎస్ నేతలు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు డిమాండ్

కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవా ర్త

ండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 10 టేకు చెట్ల నరికివేత ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారందరిపైనా కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో నరికివేసిన టేకు చెట్లను పరిశీలించి, తిరిగి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే టేకు చెట్లు నరికివేతకు గురికావడం ఆందోళనకరమన్నారు. ఈ ఘటన వెనుక ఎవరెవరి ప్రమేయం ఉందో వెలికితీయాలని డిమాండ్ చేశారు. కేవలం ఇద్దరిపై మాత్రమే అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేయడం సరిపోదని, చెట్ల నరికివేత నుంచి కలప తరలింపు వరకు ఇందులో భాగస్వాములైన వారందరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నరికివేసిన 10 టేకు చెట్ల విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. చెట్ల నరికివేత, కలప తరలింపులో ట్రాక్టర్పై ఉన్నవారితో పాటు ఇతరుల పాత్రను కూడా విచారించాలని సూచించారు. ప్రభుత్వ అండదండలు లేకుండా ఇలాంటి ఘటన జరిగే అవకాశం లేదని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుర కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్, దార్ల రమేష్, ఇంతియాజ్, పెద్ద బోయిన నాగమల్లేశ్వరరావు, పుసులూరి శ్రీనివాసరావు, మేకల కృష్ణ, షేక్ కమ్లి, అంజన్ రావు, రావి సూర్యనారాయణ, కృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరితకు పలువురు ఆత్మీయ వీడ్కోలు

కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవా ర్త

పోలీసు విధుల్లో క్రమశిక్షణ.. ప్రజలతో ఆత్మీయత.. బాధ్యతల నిర్వహణలో నిబద్ధత.. ఇవన్నీ కలగలిసిన వ్యక్తిత్వం ఎస్సై హరితది. కల్లూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ తనదైన పనితీరుతో ప్రజలతో పాటు అధికారుల మన్ననలు పొందిన ఆమె సాధారణ బదిలీలో ఖమ్మంకు వెళ్తుండ ^టంతో పలువురు ఆత్మీయంగా వీడ్కోలు పలుకుతున్నారు. విధి నిర్వహణలో ప్రత్యేక ముద్ర.. పోలీసు శాఖలో విధులు నిర్వహించడం అంటే శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా కల్పించడం కూడా. ఈ బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో హరిత తనదైన శైలితో కల్లూరు మండ లంలో ప్రత్యేక గుర్తింపుపొందారు. విధి నిర్వహణలో క్రమశి క్షణకు ప్రాధాన్య మిస్తూ, ప్రజలతో స్నేహపూ ర్వకంగా మెలగడం ఆమెకు ప్రత్యేకతను తీసు కొచ్చింది. హోదా ఉన్నా.. సామాన్య వ్యక్తిగానే... అధికార హోదాలో ఉన్నప్ప టికీ సాధారణ వ్యక్తిగా మెలగడం, అందరితో ఆత్మీయంగా మాట్లాడటం ఆమె వ్యక్తిత్వంలో మరో కోణం. చెదరని చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా పలువురి అభిమానాన్ని సంపాదించుకు న్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరి స్తూనే, వ్యక్తిగతంగా ఆత్మీయతను పంచడం ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపె ట్టింది. బదిలీతో వీడ్కోలు.. జ్ఞాపకాల్లో నిలిచే అనుబంధం.. ఆమె సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని జర్నలిస్ట్ లు చెవుల నరేష్, కోట పుల్లయ్యలు ఆకాంక్షించారు. కల్లూరులో ఎస్సైగా హరిత అందించిన సేవలు, ప్రజలతో పెంచుకున్న ఆత్మీయ సంబంధాలు ఆమెకు శుభాకాంక్షలు వెల్లువెత్తేలా చేస్తున్నాయి. కల్లూరు నుంచి ఖమ్మంకు వెళ్తున్న హరితకు స్థానికుల ఆత్మీయ వీడ్కోలు ఈ అను బంధానికి ప్రతీకగా నిలుస్తోంది.




## దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం.. లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.. . భక్తులతో కిక్కిరిసిన బీసీ కాలనీ..





.కారేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

క్తారేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో ముస్తాబు చేసి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. మొదటిసారిగా కనకదుర్గ అమ్మవారి ప్రతిష్ఠాపన.. బీసీ కాలనీలో ఈ ఏడాది మొదటిసారిగా కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్ఠించడంతో భక్తుల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. "జైశ్రీరామ్ మహిళా కమిటీ సభ్యుల" పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి రోజువారి వివిధ అవతారాలను ప్రతిబింబించేలా బాలికలు చేసిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. పూజలు, భక్తి కార్యక్రమాలతో బీసీ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం క్షేత్రస్థాయిలో డి ఈ పర్యవేక్షణ





కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

ఖమ్మం టౌన్ ఆపరేషన్ పరిధిలోని కామేపల్లి మండలం బండిపాడు, పాతలింగాల గ్రామాల్లో డీఈ ఆపరేషన్ ఖమ్మం ఎన్.రామారావు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు .ఈ సందర్భంగా వ్యవసాయ విద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. వారికి అందుతున్న విద్యుత్ సరఫరా నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. పాతలింగాల 11 కేవీ ఫీడర్పై ఒక లైన్ కెపాసిటర్ బ్యాంకును ఏర్పాటు చేయడంతో ఫీడర్పై లోడ్ 89 ఆంపియర్ల నుంచి 72 ఆంపియర్లకు తగ్గింది. దీంతో ఫీడర్ చివరి ప్రాంతాల్లో వోల్టేజీ మెరుగుపడింది. ఈ చర్యతో వ్యవసాయ వినియోగదా రులకు మెరుగైన నాణ్యమై న విద్యుత్ సరఫరా అందిం చేందుకు వీలవుతుందన్నా రు. వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందిం చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవ సరమైన చర్యలు చేపడుతు న్నారు. ఈ కార్యక్రమంలో కొత్త లింగాల ఏఈ ఎన్. శ్రీనివాసులు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కే.నరసింహారావు , అసిస్టెంట్ లైన్మెన్ ఎం. సురేష్, హెల్పర్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలతోనే ప్రాంతీయ అభివృద్ధి



యువతకు ఉపాధి.. పత్తి రైతులకు న్యాయమైన ధర అందించాలి: ఎమ్మెల్యే కూనంనేని



సుజాతనగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

నూతన పరిశ్రమల స్థాపనతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీ చక్ర కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుజాతనగర్ కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన నేపథ్యంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. స్థానికంగా పరిశ్రమలు విస్తరిస్తే యువతకు ఉద్యోగాలు లభించడంతో పాటు అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందన్నారు.

పంట సాగు కోసం కష్టపడుతున్న పత్తి రైతులకు శ్రీ చక్ర కాటన్ పరిశ్రమ అండగా నిలవాలని, పత్తి నాణ్యతకు అనుగుణంగా న్యాయమైన గిట్టుబాటు ధర చెల్లించాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు లాభాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, రైతులు, కార్మికులు, స్థానిక ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్‌సింగ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య దస్రు, మండల కార్యదర్శి కోమరి హనుమంతరావు, నాయకులు జక్కుల రాములు, ధర్మారావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, దండు సురేష్, దండు నాగేశ్వరరావు, మండే నాగేశ్వరరావు, బోడ రమేష్, ఊకె నాగేశ్వరరావు, జనార్దన్, కృష్ణ, లక్ష్మి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలకు తావివ్వొద్దు!



## 132 కేవీ సబ్‌స్టేషన్‌లో భద్రతా తనిఖీలు..

## రక్షణ పరికరాల వినియోగంపై డీఎంఎస్ దిశానిర్దేశం

కొత్తగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

విద్యుత్ పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాపాయం తప్పదని, భద్రతా నిబంధనల అమలులో రాజీ పడకూడదని డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) కె. మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ పరిధిలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసి, విద్యుత్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. హై వోల్టేజీ పరికరాల వద్ద పనులు చేపట్టే ముందు షట్‌డౌన్, ఐసోలేషన్, ఎర్తింగ్ ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అధికారిక అనుమతి పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఎత్తైన ప్రదేశాల్లో పనిచేసే సిబ్బంది ఫుల్‌బాడీ హార్నెస్, సేఫ్టీ బెల్టులతో పాటు ఇన్సులేటింగ్ షూస్, రక్షణాత్మక గ్లౌజులు, ఆర్క్ ఫ్లాష్ ప్రొటెక్షన్ కిట్లు తప్పనిసరిగా వినియోగించాలని పేర్కొన్నారు.

భద్రతే ప్రథమ ప్రాధాన్యం కావాలి...

విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను నిర్లక్ష్యం చేయకుండా సురక్షిత పని వాతావరణాన్ని కల్పించాలని మహేశ్వర్‌రెడ్డి సూచించారు. ఈ తనిఖీల్లో డీడీఎంఎస్‌లు షేక్ నాగుల్ మీరా, దేవ్ కిషన్ శర్మ, జనరల్ మేనేజర్లు కె. రామ్మోహన్, వై. విజయశేఖర్ బాబు, డీజీఎం కె. వేలాద్రి, ఎస్ఈ వి. నరేంద్ర కుమార్, డీవైఎస్ఈ ఎం.డి. ఫరూక్, జేఈ కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాలుగా చీకట్లోనే..

# ఆదివాసీ పల్లెలు!

ఏడడుగులు కాదు.. ఏడు కిలోమీటర్లు నడిస్తేనే చదువు!

రోడ్లు లేవు.. విద్యుత్ లేదు.. వైద్యమూ అందదు!

కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఏవీ?

వినతులు ఎన్నో.. పరిష్కారం ఏదీ?

ఆదివాసీ బిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించండి!



భద్రాచలం ప్రభాతవార్త:

ఒకవైపు అభివృద్ధి పరుగులు పెడుతున్నా.. మరోవైపు మారుమూల ఆదివాసీ పల్లెల్లో మాత్రం కనీస సదుపాయాలు అందని ద్రాక్షగానే మిగిలాయి. రహదారి లేదు.. విద్యుత్ వెలుగులు లేవు.. తాగునీటి సౌకర్యం అంతంతమాత్రమే.. వైద్యం అందుబాటులో లేదు. చదువుకోవాలంటే కిలోమీటర్ల దూరం నడవాల్సిన దుస్థితి. ఇలా దశాబ్దాలుగా సమస్యలతో సహజీవనం చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు గిరిజన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టాలను పరిష్కరించి, తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరుతూ హైదరాబాద్‌లో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ కమిషనర్ పి. రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు.

అడుగడుగునా అవస్థలే..

అ శ్వా ర ప్ర రం

మండలంలోని మనుబోతులపాడు, జి.కొత్తూరు, కళ్యాణపురం పంచాయతీ పరిధిలోని అమ్మగారిపల్లి, వెంకటాపురం, బూర్గంపాడు మండలం మోతే గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట, శ్రీరాంపురం ఎస్టీ కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని గిరిజనులు కోరారు. కొన్ని ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ సదుపాయాలు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో చీకటితో అవస్థలు ఎదుర్కొంటున్నామని, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

చదువుకు దూరమవుతున్న చిన్నారులు

గ్రామాల్లో పాఠశాలలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడానికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాల్సి వస్తోందని గిరిజనులు వివరించారు. చిన్నారులు ప్రతిరోజూ ఇంతదూరం ప్రయాణించడం వల్ల చదువుపై ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస సదుపాయాల లేమి కారణంగా తమ పిల్లలు ఇతరులతో సమానంగా విద్యావకాశాలు పొందలేకపోతున్నారని వాపోయారు.

ధ్రువీకరణ పత్రాలు లేక చదువులకు దూరం

కోయ గిరిజనులకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు అందకపోవడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్య, ఇతర అవకాశాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ సర్టిఫికెట్లు లేక విద్యా అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు చదువులు కొనసాగించలేక కూలి పనులపై ఆధారపడాల్సి వస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అర్హులైన కోయ గిరిజనులకు నిబంధనల ప్రకారం ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరారు.

ఎన్నిసార్లు విన్నవించినా..

తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజాదర్బార్, ఐటీడీఏ, ఎంపీడీవో, కలెక్టర్ కార్యాలయాల్లో పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఆశించిన ఫలితం కనిపించలేదని గిరిజనులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులు, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన గిరిజన విద్యార్థులకు ఎస్టీ సర్టిఫికెట్లు అందించి వారి చదువులకు ఆటంకాలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత్ బహుజన్ ఫ్రంట్ జాతీయ నాయకుడు శంకర్, ఎన్జీవో ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని గిరిజనులకు మద్దతు తెలిపారు.

# సత్తుపల్లి టు విజయవాడ బైపాస్ రోడ్డు అసంపూర్తి

## రోడ్డుపూర్తికాకుండానే రాకపోకలకు అనుమతి ఇచ్చిన అధికారులు

## విమర్శిస్తున్న బిజెపి, సిపిఐ నాయకులు



సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

సత్తుపల్లి టు విజయవాడ వైపు వెళ్లే ప్రధాన రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణాలు పూర్తిగా కాకుండానే అధికారులు వాహనాలు రాకపోకలకు ప్రారంభించడంతో రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే దుమ్ము విపరీతంగా లెగుస్తూ భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్ లు వేరువేరు ప్రకటనలో గురువారంఆరోపించారు. జే వి ఆర్ ఓ సి శ్రీ విస్తరణ దృష్ట్యా ప్రస్తుతం విజయవాడ వైపు వెళ్లే రహదారి ఎన్టీఆర్ నగర్ సమీపం నుండి వయా కొత్తూరు సరిహద్దుల గుండా రేజర్ల గ్రామ వద్ద ఈ బైపాస్ రోడ్డు కలిసే విధంగా నూతనంగా ఈ రహదారిని సింగరేణి ఆర్ అండ్ బి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారు. నిర్మాణాలకు పూర్తి కాకముందే రహదారిని హడావుడిగా పై రెండు శాఖలకు సంబంధించిన వారు ఈ రహదారిని వాహనాలు వెళ్ళటానికి అనుమతించి పాత రహదారి మూసి వేయడం వల్ల ఈ కొత్త రహదారిలో మార్గమధ్యలో కిలోమీటర్ మేర తారు వేయకపోవడంతో ఈ ప్రాంతంలో రోడ్డుపై చిప్స్ ఉండటంతో దుబ్బా ధూళి విపరీతంగా లెగిసి ఎదురుగా వచ్చే వాహనాలకు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సిపిఐ బిజెపి నాయకులు దండు ఆదినారాయణ, బానోతు విజయ,లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీసం హెచ్చరిక బోర్డులు గాని, రోడ్డు క్లోజ్ చేసాము అని గాని, సెక్యూరిటీ గార్డెన్ నీ పెట్టడం గాని, తాత్కాల్కంగా ఇవి ఏమి సూచికలు లేకపోయేటప్పటికి ప్రజల్లో ఆందోళన నెలకొందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు జోక్యం చేసుకొని అసంపూర్తిగా ఉన్న ఈ బైపాస్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రమాదాలు జరక్కుండా నివారించాలని దండు ,విజయలు, కోరుతున్నారు.

ఆర్ అండ్ బి ఏ ఈ వివరణ....

సత్తుపల్లి టు విజయవాడ వైపు వెళ్లే బైపాస్ రోడ్డు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నప్పటికీ అనుమతులు ఎలా ఇచ్చారు అని ప్రభాతవార్త గురువారం ఆర్ అండ్ బి ఏ ఈ నాగేశ్వరరావును అడగా సింగరేణి వారికి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ప్రారంభించామని మూడు రోజుల్లో మిగతా పెండింగ్ రోడ్డు పూర్తి చేస్తామని అన్నారు. ఆ కొత్త బైపాస్ రోడ్డు దుమ్ము ధూళి లేకుండా వాటరింగ్ చేస్తున్నామని నాగేశ్వరావు అన్నారు.

# కాకర్లలో ప్రధాన రహదారికి..

# సైడ్ డ్రైన్ నిల్

## రాకపోకలతో రద్దీ..

## వర్షాకాలంలో రోడ్డుపైనే నీరు

## ఆధ్యాత్మిక కేంద్రమైన గ్రామానికి డ్రైనేజీ సౌకర్యం కరువు

## వ్యవసాయ ఉత్పత్తుల రవాణాతోనూ నిత్యం బిజీ

## డ్రైన్ల నిర్మాణానికి ప్రజలు విజ్ఞప్తి



వ్యవసాయ కూలీలు, సరకు రవాణా వాహనాలు ఈ మార్గాన్ని అధికంగా వినియోగిస్తుండటంతో ప్రధాన రహదారి నిత్యం బిజీగా ఉంటోంది.





జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కాకర్లలో ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైన్లు లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వివిధ గ్రామాలను కలిపే ప్రధాన మార్గం కావడంతో నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే కాకర్లలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రమవుతోంది....

పడమట నర్సాపురం నుంచి కాకర్ల మీదుగా ఒకవైపు అనంతారం, మరోవైపు చంద్రుగొండ మండలం గానుగపాడు వైపు వెళ్లే రహదారి ఉంది. అదేవిధంగా కొమ్ముగూడెం నుంచి గోపాతండా, కాకర్ల మీదుగా గానుగపాడు, అనంతారం వైపు వెళ్లే మార్గం కూడా ప్రజలకు కీలకమైన రహదారిగా ఉంది. దీంతో కాకర్ల గ్రామ ముఖద్వారం నుంచి ప్రధాన రహదారి వరకు వాహనాలు, ప్రజల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా కనిపిస్తుంది.

### వ్యవసాయ ఉత్పత్తుల రవాణాతో మరింత రద్దీ

కాకర్లతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజల్లో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పంటలు సాగు చేయడంతోపాటు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను సమీప మార్కెట్లకు తరలించే సమయంలోనూ కాకర్ల ప్రధాన రహదారిపై రాకపోకలు మరింత పెరుగుతున్నాయి. రైతులు, పంటల సీజన్‌లో ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర సరకు రవాణా వాహనాల రాకపోకలు పెరగడంతో రహదారిపై రద్దీ మరింత అధికమవుతోంది. ఇలాంటి కీలకమైన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ప్రజలకు సమస్యగా మారుతోంది.

### భక్తుల రాకతో మరింత రద్దీ

కాకర్ల నుంచి గానుగపాడు వెళ్లే మార్గంలోని పాలగుట్టపై కొలువైన శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది. నిత్యం భక్తులు ఆలయాన్ని దర్శించుకోవడంతో పాటు పండుగలు, ప్రత్యేక పూజలు, ఉత్సవాల సమయంలో భక్తుల రాకపోకలు మరింత పెరుగుతున్నాయి. అలాగే గ్రామ కూడలిలో ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయానికి కూడా భక్తులు నిత్యం వచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. దీంతో కాకర్ల ప్రధాన రహదారి సాధారణ రాకపోకలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలోనూ రద్దీగా మారుతోంది.

### వర్షం వస్తే రోడ్డుపైనే నీరు

కాకర్ల గ్రామం జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలతో పాటు సుజాతనగర్, చంద్రుగొండ మండలాల ప్రజలు రాకపోకలు సాగించే విషయంలో ప్రధాన కేంద్రంగా మారింది. సుమారు 3వేల మంది జనాభా కలిగిన గ్రామంలో రహదారి అనుకూలంగా ఉన్నప్పటికీ, గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైన్లు లేకపోవడం పెద్ద లోటుగా మారింది. వర్షాలు కురిసిన సమయంలో నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేక రహదారిపైనే నీరు నిలిచిపోతుంది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి వెంట నివసించే కుటుంబాలు కూడా తమ ఇళ్లలో వినియోగించిన అదనపు నీటిని బయటకు పంపించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కొన్ని సందర్భాల్లో పారిశుద్ధ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### రైతులు, భక్తులకు ఇబ్బందులు

ప్రజల రాకపోకలతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య కారణంగా కాకర్ల ప్రధాన రహదారిపై నిత్యం రద్దీ నెలకొంటోంది. అయితే రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైన్లు లేకపోవడంతో వర్షపు నీరు, ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు సక్రమంగా వెళ్లకపోవడం సమస్యను మరింత తీవ్రం చేస్తోంది.

### తక్షణమే డ్రైన్లు నిర్మించాలి

ప్రజల రాకపోకలకు, రైతుల వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయాలకు వెళ్లే భక్తులకు కీలకమైన కాకర్ల గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైన్లు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, కాకర్ల ప్రధాన రహదారి వెంట శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. డ్రైన్ల నిర్మాణం పూర్తయితే వర్షపు నీటి నిల్వ సమస్యతో పాటు పారిశుద్ధ్య ఇబ్బందులు తొలగి, రైతులు, వాహనదారులు, స్థానిక ప్రజలు, ఆలయాలకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని వారు పేర్కొంటున్నారు.

# సింగరేణి లాభాల వాటా ప్రకటన హర్షనీయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్15 :**

సింగరేణి కార్మికులకు ప్రజా ప్రభుత్వం 34 శాతం లాభాల వాటాను ప్రకటించడం హర్షనీయమని ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

గతంలో వచ్చిన లాభాల నుండి భవిష్యత్ ప్రాజెక్టుల పేరుతో రూ.4,000 కోట్లు పక్కనపెట్టి మిగిలిన సొమ్ములోనే వాటాలు ఇచ్చారని, కానీ ఈసారి ఎలాంటి మినహాయింపులు లేకుండా వచ్చిన రూ.1,754 కోట్లను పూర్తిగా కార్మికులకు లాభాలుగా పంచడం గొప్ప విషయమని




పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సొంత ఇంటి కల, పెర్క్స్ పై పన్ను మినహాయింపు, డిస్మిస్ కార్మికులకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్, మారుపేర్ల సమస్య పరిష్కారం, డిపెండెంట్ ఉద్యోగాల నియామకాలు, ఏరియా ఆసుపత్రుల్లోనే ఇన్‌వాలిడేషన్ వంటి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు .

మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు మాట్లాడుతూ.. కార్మికులకు అండగా నిలుస్తున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శులు రావూఫ్, దాట్ల సందీప్ కుమార్, ట్రెజరర్ శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు ఇంతియాజ్ పాషా, నాగయ్య, తాళ్లూరి రాము, మల్లికార్జున్, అశోక్, నాయకులు రామకృష్ణ, అభిలాష్, రామారావు, అగయ్య, ముత్తేశ్వరరావు, లాలూ, ముజాహిద్ పాషా, గోపి, చారి, సంతోష్ పాల్గొన్నారు.

## సుడిదోమ నివారణకు సూచనలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:**

మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో వెంకన్న, రాములు సాగు చేస్తున్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి, ఏఈఓ డా. కొమరం లక్ష్మణ్ రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పైరులో సుడిదోమ నివారణకు పొలంలో గాలి, వెలుతురు ధారాళంగా ప్రసరించేలా ప్రతి 8-10 వరుసల తర్వాత 30 సెం.మీ. వెడల్పుతో ఖాళీ బాటలు తీయాలన్నారు. అలాగే నత్రజని ఎరువులను ఒకేసారి కాకుండా విడతలవారీగా వాడాలని సూచించారు.

ఉధృతిని బట్టి ఎకరానికి బుప్రోఫెజిన్ 400 మి.లీ, పైమెట్రోజిన్ 120 గ్రా, డైనోటెఫ్యూరాన్ 80 గ్రా, ఇమిడాక్లోప్రిడ్ 100 మి.లీ, థయామెథాక్సామ్ 80 గ్రా లేదా ట్రైఫ్లూమెజోపైరిమ్ 94 మి.లీ లలో ఏదో ఒక పురుగుమందును మాత్రమే పిచికారీ చేయాలని, ఒకేసారి పలు మందులు కలిపి కొట్టకూడదని రైతులకు తెలిపారు .

## అశ్వాపురం పీహెచ్‌సీలో బతుకమ్మ సంబరాలు.



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**

అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వైద్య సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**

పంచాయతీ పరిధిలోని వెంకటాపురం, మామిళ్లవాయి గ్రామాలకు చెందిన యువతకు సర్పంచ్ మడకం మూలమ్మ వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు.గ్రామీణ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐకమత్యం, క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ వాలీబాల్ కిట్‌ను అందజేసిన సర్పంచ్ మడకం మూలమ్మకు ఆయా గ్రామాల యువత కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం.



**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం ఎస్సై బి.శాంతి సూచించారు. గురువారం బస్టాండ్ సెంటర్ వద్ద సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై బి. శాంతి సూచించారు.సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించవచ్చని తెలిపారు.

## సాగర్ ఆయకట్టుపై ఉన్న శ్రద్ధ.. తుమ్మలచెరువుపై ఏదీ..?

**పంపులు ప్రారంభించి నెల కావస్తున్నా చెరువులోకి నీరేది..?**

**మారెళ్లపాడు మోటార్ల కు 24 గంటలు విద్యుత్ సప్లై చేయాలి**

**.ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు సాగునీటి కష్టాలు.**

**నెల్లిపాక సొసైటీ మాజీ అధ్యక్షుడు మద్రి మల్లారెడ్డి**

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 15;**



సాగర్ ఆయకట్టుకు నీటిని అందించడంలో చూపుతున్న శ్రద్ధ తుమ్మలచెరువు ఆయకట్టుపై ఎందుకు లేదని నెల్లిపాక సొసైటీ మాజీ అధ్యక్షుడు మద్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మారెళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పంపులు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా తుమ్మలచెరువును నింపకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సాగర్ ఆయకట్టుకు మోటార్ల ద్వారా రేయింబవళ్లు నీటిని తరలించేందుకు చర్యలు చేపడుతున్న ప్రభు త్వం, తుమ్మలచెరువులో అర టీఎంసీ నీటిని నింపడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు.ముగ్గురు మంత్రుల ప్రోత్సాహంతో సాగర్ ఆయకట్టు చివరి ప్రాంతాలకు నీటిని తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇదే శ్రద్ధ స్థానిక రైతుల సాగునీటి అవసరాలపై కూడా చూపాలని డిమాండ్ చేశారు.24 గంటలు మోటార్లకు కరెంటు అందించాలని,మోటార్లను 24 గంటలు యుద్ధ ప్రాతిపదికన నడపాలని డిమాండ్ చేశారు.సాగర్ ఆయకట్టుకు రేయింపగలు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం,స్థానికంగా ఉన్న తుమ్మలచెరువుకు నీరందించే మారెళ్ళ పాడు మోటార్లకు కోతలు లేకుండా 24 గంటలు కరెంటు సప్లై చేయాలన్నారు.తుమ్మలచెరువుకు నీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుండటంతో ఈ ప్రాంత రైతులు వ్యవసాయం చేసుకోలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తుమ్మలచెరువును వెంటనే నింపాలని,లేనిపక్షంలో రైతాంగం ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అవసరమైతే ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్న నీటిని నిలిపివేసి, తుమ్మలచెరువును నింపటంలో శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు.




## ప్రజలకు ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి



**మణుగూరు,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**

మణుగూరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ సమితిసింగారం పరిధిలో ఆరు గ్యారెంటీల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిపై పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తన క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు వివిధ సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ఎంతవరకు అమలవుతున్నాయి, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆయన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి, అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో జీఎన్‌ఎం కోర్సులో ప్రవేశాలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 15:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సింగరేణి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను మూడేళ్ల జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీ ఎన్ ఎం ) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఏరియా ఏజీఎం(పర్సనల్ ) ఎస్ రమేష్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కోర్సులో మొత్తం 20 ఉచిత సీట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 09 నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కోర్సు ప్రవేశాలు, అర్హతలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చలానా వివరాలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి సమాచారం కోసం తెలంగాణ వైద్య విద్యా శాఖ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

## హెచ్డబ్ల్యూపిఎం జీఎం డి.సి. ఓజా కలిసిన దోసపాటి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 15:**



హెవీ వాటర్ ప్లాంట్ జనరల్ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.సి.ఓజాను దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఓజా కు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఆయన నూతన బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ఆయనకు అభినందనలతో కూడిన జ్ఞాపికను అందజేసి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. హెవీ వాటర్ ప్లాంట్ అభివృద్ధికి, సంస్థ ప్రగతికి డి.సి. ఓజా మరింత కృషి చేయాలని, తన అనుభవం, నాయకత్వంతో సంస్థకు మరింత గుర్తింపు తీసుకురావాలని దోసపాటి ఆకాంక్షించారు.

# డబ్బులివ్వలేదని దరఖాస్తు తిరస్కరణ!

## అంగన్వాడీ పోస్టు ఎంపికలో అన్యాయం జరిగిందంటూ సరిత ఆరోపణ

## మెరిట్ ఉన్నా అవకాశం దక్కలేదని ఆవేదన.. విచారణ జరిపించాలని డిమాండ్

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

అంగన్వాడీ పోస్టుల భర్తీలో తనకు అన్యాయం జరిగిందని, అధికారులు అడిగినంత డబ్బులు ఇవ్వనందుకే తన దరఖాస్తును తిరస్కరించారని ఇల్లందు పట్టణం సబ్ జైలు బస్తికి చెందిన చెందిన సరిత ఆరోపించారు. గురువారం ఇల్లందు ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో పట్టణంలోని సబ్ జైల్ బస్తీలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. స్థానికత పేరుతో



దరఖాస్తు తిరస్కర? వివాహం అనంతరం తాను మరో ప్రాంతంలో నివసిస్తున్నానని అబద్ధాలు చెబుతూ స్థానికురాలిని కాదంటూ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సరిత పేర్కొన్నారు. పెళ్లయినప్పటినుండి సబ్ జైల్ బస్తిలోని మా అమ్మగారి ఇంట్లోనే ఉంటున్నానన్నారు. తన ఆధార్ కార్డు తో పాటు ఓటు కూడా ఇక్కడే ఉందన్నారు. తన భర్త కూడా తనతోనే ఉంటూ రోజువారి కూలి పనులకు వెళ్తున్నాడని తెలిపారు. అయితే పట్టణంలోని స్టాలిన్ నగర్ కు చెందిన వ్యక్తి సబ్ జైల్ బస్తీలోని పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నది అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆమెను ఎంపిక చేయడం దారుణం అన్నారు. ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థి కంటే తాను మెరిట్‌లో ముందున్నప్పటికీ తన దరఖాస్తును తిరస్కరించారని ఆరోపించారు. అధికారులు కోరినంత డబ్బులు ఇవ్వకపోవడమే తనకు అన్యాయం జరగడానికి కారణమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విచారణతోనే వాస్తవాలు వెలుగులోకితనకు జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం చేస్తానని సరిత స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, ఎంపిక ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. సీడీపీఓ వివరణ కోసం ప్రయత్నం: సరిత చేసిన ఆరోపణలపై వివరణ తెలుసుకునేందుకు ప్రభాత వార్తా స్థానిక సీడీపీఓ అరుణకు ఫోన్ చేయగా, ఆమె స్పందించలేదు. దీంతో ఈ వ్యవహారంపై అధికారుల వివరణ తెలియాల్సి ఉంది. ఆరోపణల్లోని వాస్తవాలను నిష్పక్షపాత విచారణ ద్వారా వెలికితీసి, తప్పులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యాయత్నం ముగ్గురికి రిమాండ్



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

ఇల్లందు పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో పాటు, రహదారిపై అడ్డంగా నిలబడి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బండి వెంకటేశ్వర్లు, మద్దెల గోపి, బండి రాజయ్యలపై కేసు నమోదు చేసిన పోలీసులు వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు ఇల్లందు డీఎస్పీ కార్యాలయం గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. సమస్యలు, వివాదాలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. ఆత్మహత్యాయత్నం చేస్తామని బెదిరించడం, ప్రమాదకర పదార్థాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, రహదారులను దిగ్బంధించడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేస్తూ, సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భక్తులకు అన్నప్రసాద వితరణ.. మూడు వేల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం

## దండు సారయ్య ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**ఇల్లందు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

దేవీ నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని 13వ వార్డు ఆర్ఆర్ కాలనీలో వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన 3,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైంది. మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డా కిరణ్



మిత్ర, వైస్ చైర్‌పర్సన్ పెండ్యాల రాజు, మున్సిపల్ కమిషనర్ సందీప్ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించడంతో ఆర్ఆర్ కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. నిర్వాహకులు భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సైదుమియా, అజ్మీర వంశీ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, పాబోలు స్వాతి, పింగళి అనున్య, నీలపు రమేష్, నాయకులు గందె సదానందం, ఈశ్వర్, సుదర్శన్ కోరి, బీఆర్ఎస్ నాయకుడు పాబోలు మణి కిరణ్, పింగళి నరేష్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## 24 ఏరియా లో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం...

**ఇల్లందుఅర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**





శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 24 ఏరియాలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద గురువారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి కనకదుర్గ ఐదో రోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకటుట్టుకున్నది. ఇది ఇలా ఉండగా ఆరో రోజు శ్రీదేవి కనకదుర్గ సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. విద్యార్థులకు సర్వవతి పూజ నిర్వహించనున్నట్లు పూజారి విజయభాస్కర్ తెలిపారు. సాయంత్రం సహస్ర పూజా కార్యక్రమం సైతం నిర్వహించనున్నారు. ఈ రెండు కార్యక్రమాలకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి.

## మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు

**పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవా ర్త**

సూరయ్య బంజర్ తండాకు చెందిన తడికమళ్ల సత్యం, కొండ్రుపాడు గ్రామానికి చెందిన మోలుగుమాటి కిరణ్ కుమార్ లను గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తండాకు చెందిన తడికమళ్ల రాముల ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పేదల ఇంటి కలకు ఇందిరమ్మ ఇళ్లతో సాకారం

## పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు. . అర్హులందరికీ పక్కా ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**గుండాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పినపాక శాసనసభ్యులు, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని తూరుబాక గ్రామంలో గురువారం నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లు.. ప్రతి పేద కుటుంబానికి భరోసాఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తుపై భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేద



కుటుంబానికి సొంత గూడు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు పక్కా గృహాలు అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పేదల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, హౌసింగ్ ఏఈ రాజేష్, ఏవో వెంకటరమణ, ఎంపీఓ త్రిలోక్‌తో పాటు పొంబోయిన ముత్తయ్య, ఎస్కె ఖదీర్, ఊకె బుచ్చయ్య, ధార అశోక్, ఈసం సంజీవరావు, బూక్య మంగమ్మ, ఈసం సుమలత, ఢిల్లీ వసంతరావు, కల్తి కృష్ణారావు, చాట్ల పద్మ, ఎస్కె



అబ్దుల్ నభి, వంకుడోత్ బీకోజీ, బూక్య శ్రీను, వాజీద్ పాషా, కాసీం, పోలెబోయిన బాబురావు, వంకుడోత్ రమేష్, ఇశ్రార్, చంద్రశేఖర్, రాజేష్, చంద్రయ్య, వీరన్న, నరేందర్, వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలే తప్ప మోక్షం లేని అభివృద్ధి

**దమ్మపేటలో ముందుకు సాగని అభివద్ధి పనులు**

**పాలకుల తీరుపై వ్యక్తమవుతున్న నిరసన!**

దమ్మపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

దమ్మపేట మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయని, ఆచరణలో అభివృద్ధి జాడ లేకపోవడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ను గెలిపిస్తే పంచాయతీ పరిధిలో కోటి రూపాయలతో భారీ అభివృద్ధి పనులు చేయిస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారు. దమ్మపేటలో జూలై 17న గ్రంథాలయం నిర్మాణానికి, ఆగస్టు 2న సీసీ రోడ్ల



నిర్మాణానికి అధికారులు, నాయకులు ఘనంగా శంకుస్థాపనలు చేసినప్పటికీ, నేటికీ ఆ పనులు ప్రారంభానికి నోచుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాంజీ కుంట సుందరీకరణ, శ్మశానవాటికలో కాంక్రీటు ప్లాట్‌ఫారమ్ లాంటి చిన్నపాటి పనులు సైతం ముందుకు సాగలేదు. మరోవైపు సగం పోయి సగం స్థలంలో ఉన్న బస్టాండ్ ఆధునీకరణ పనులు ఏమైనట్లు అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయంలో మద్దతు కోసం పాలకులు అభివృద్ధి పనుల గురించి గొప్పలు చెబుతారని, గెలిచిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోతారంటే ఇదేనేమో అని దమ్మపేట ప్రజలు కాంగ్రెస్ పాలకులను ఎద్దేవా చేస్తున్నారు. కేవలం ప్రచారం కోసం శంకుస్థాపనలు చేయడం, ఆ తర్వాత బడ్జెట్ కేటాయించకుండా కాలయాపన చేయడం వల్ల అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

దమ్మపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త




కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ఈనెల 25,26 తేదీలలో హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద జరిగే మహాధర్నాను కార్మిక లోకం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. గురువారం జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్ చేస్తామని, స్కీం వర్కర్లు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి తదితర రంగాల వారికి జీతాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళుగడిచినా ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి ప్రభుత్వ రంగ సంస్తలను ద్వంసం చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మల్టిపుల్ డేస్ మహాధర్నా సిఐటియు ఆధ్వర్యంలో ఇందిరపార్క్ వద్ద జరుగుతుందని 25న రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమలు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, 26న ప్రభుత్వ రంగ సంస్థల్లోని స్కీం వర్కర్లు ఔట్సోర్సింగ్ వర్కర్లు హమాలీ భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, నాయకులు సూరమ్మ, జయ, శ్రీదేవి, సత్యవేణి, సత్యవతి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికల జట్లకు క్రీడా దుస్తులు, మెడికల్ కిట్స్ పంపిణి

కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఖో ఖోఅసోసియేషన్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ హైదరాబాద్ 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో బాల బాలికల జట్లు రెండింటికీ క్రీడా దుస్తులు, మెడికల్ కిట్స్ పీ.ఎస్.ఆర్ .చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఖో ఖో ఖో అసోసియేషన్ వారు 25 వేల రూపాయల విలువగల వాటినీ అందజేశారు. పి .ఎస్. ఆర్ .చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొంగులేటి మాధురి మేడం, ఖమ్మం జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు మువ్వా విజయబాబు, కాటేపల్లి కిరణ్ క్రీడాకారులకు అభినందించి ఆశీర్వదించటం జరిగినది. వారికి కావలసి మోలిక వాస్తులను అన్నిటిని కూడాను ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతీకృష్ణమూర్తి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి వీర రాఘవయ్య, ఉపాధ్యక్షులు ఎస్ రామారావు, గౌతమ్ రెడ్డి, సాంబశివరెడ్డి, ప్రసాద్, పద్మ, సురేష్, వసంతరావు, సైదులు పాల్గొని పిల్లలను విజయపథంలో నడపటానికి ముందుకు వచ్చి వారితో క్రీడ భంగిమలు నేర్పించుకుం టూ శిక్షణ ఇవ్వటం జరుగుతున్నది



# వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారి విగ్రహాన్ని**

**అందించిన అత్తిలి దంపతులు**

దమ్మపేట రూరల్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బంజారా కాలనీలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి పూజలు, ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు స్థానికులు సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ కోసం అమ్మవారి విగ్రహాన్ని ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అత్తిలి శ్రీనివాసరావు, నాగమణి దంపతులు భక్తిభావంతో అందించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా జరగాలనే సంకల్పంతో విగ్రహాన్ని అందించి తమ భక్తిని



చాటుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అత్తిలి శ్రీనివాసరావు, నాగమణి దంపతులను పలువురు అభినందించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం వంటి కార్యక్రమాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొననుంది. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే నవరాత్రి ఉత్సవాలను అందరూ కలిసి విజయవంతం చేయాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు మేలు జరగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లి విరియాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.




## ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా

**దారా మల్లికార్జునరావు ఏకగ్రీవ ఎన్ని!**

దమ్మపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి106 ఎ జిల్లా గవర్నర్‌గా దారా మల్లికార్జునరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జరిగిన ఎన్నికల్లో ఆయనను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ శుభవార్తతో దమ్మపేటతో పాటు ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్ వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వాసవి క్లబ్ గవర్నర్‌గా ఎన్నికైన దారా మల్లికార్జునరావుకు పలువురు నాయకులు, ప్రముఖులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో పట్టణ మాజీ ప్రెసిడెంట్ దారా ప్రసాద్ (డిపి), పసుమర్తి రామభద్రం, ప్రదీప్, వినోద్, సురేష్, సాయిరాం తదితరులు ఉన్నారు. నూతన గవర్నర్‌గా ఎన్నికైన మల్లికార్జునరావు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షి ంచారు.

## గాయత్రీ దేవి అవతారంంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



51వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 5వ రోజు గురువారం అమ్మవారు భక్తులకు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురష్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలచే సాముహిక కుంకుమ పూజలు, సహస్ర నామార్చనలు జరిపారు. వీటితో పాటు గణపతిపూజ, పుణ్యాహావాచనము. కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం బతుకమ్మ వేడుకలను జరిపారు. మహిళలు, చిన్నారులు, యువతులు పలు రకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి వాటి వద్ద ఆడిపాడారు.

## పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2004 2006 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన ఆర్ట్స్ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపల్ బండి రామచంద్రారెడ్డి, ప్రస్తుత నేలకొండపల్లి ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు, కామర్స్ లెక్చరర్ సరళ ఝాన్సీ రాణి, ఇంగ్లీష్ లెక్చరర్ రాజగోపాల్, హిస్టరీ లెక్చరర్ వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీనుగు రత్నాకర్ లను విద్యార్థులు సన్మానించారు.






# సత్తుపల్లిలోసింగరేణి కార్మికులు సంబరాలు

## సీఎం, డిప్యూటీ సీఎం

## మంత్రుల ఫ్లెక్సీల కి పాలాభిషేకం

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల లాభాల వాటాతో పాటు కార్మికులకు సంబంధించిన పలు కీలక అంశాల పరిష్కారం కోసం కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సత్తుపల్లి చౌరస్తాలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, కార్మికులకు రావాల్సిన లాభాల వాటాతో పాటు ఇతర కీలక సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సానుకూలంగా కృషి చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు మట్టా రాఘమయి దయానంద్ కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యురాలు డా. మట్టా రాఘమయి దయానంద్



అదేవిధంగా ఐఎన్‌టీయూసీ అఖిల భారత అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి , ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ లాచిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించివారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఐఎన్‌టీయూసీ నాయకత్వం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, కార్మికుల హక్కుల సాధనకు ముందుండటం అభినంద నీయమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామెర రమేష్, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా ,ఐఎన్‌టీయూసీ నాయకులు బ్రాంచ్ సెక్రటరీలు నాగ ప్రకాష్, మురళీకృష్ణ, పొట్టి కిరణ్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాట్రాక్ బాబు, బ్రాంచ్ ట్రెజరర్ సుదర్శన్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణునాథ్, ఫిట్ సెక్రటరీ షణ్ముఖాచారి, రాము,గాలి వెంకటేశ్వర్లు ,యాకుబ్, ఇక్బాల్, చాంద్, ఖాజా, కేడం కోటి, రాంబాబు, రాజేందర్, శ్రీధర్, శ్రీకాంత్, యోసబ్, కృష్ణ, డీఎల్ఆర్ ఇన్‌చార్జి సుభాని, శ్రీను, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి

## లాభాల వాటాలో

## 10 శాతం ఇవ్వండి : శరత్

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో గురువారంసింగరేణి క్వాటర్స్ ఏరియాలలో కార్మికుల జనరల్ బాడీ జరిగింది. ఈ జనరల్ బాడీ లో రీజియన్ అధ్యక్షుడు, అమర్లపూడి శరత్ పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి వార్షిక లాభాలు 1754 కోట్లు ప్రకటించారు సంతోషం, 2024లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు లాభాలలో వాట ప్రకటించింది. ఇది అభినందించే విషయం కాంట్రాక్ట్ కార్మికులకు దక్కిన గౌరవం కూడా ఇది మర్చిపోలేనిదే అన్నారు. కానీ ఈ లాభాలలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రెక్కల కష్టం కూడా




ఉన్నదనే, విషయం మరిచిపోవద్దని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కోరారు. సంవత్సరానికి వచ్చే ఒక బోనస్ కార్మికుల కడుపు నింపదండి9సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు రోజువారి జీతంలో ఎంతో కొంత పెరిగితే నెలవారీగా పిల్లలకు కాస్త మంచి భోజనం పెట్టుకుని మంచి వైద్యం చూయించుకునే అవకాశం ఉంటదని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ కార్మిక జీతాలు మేము అధికారంలోకి వస్తే పెంచుతా అని వాగ్దానం చేశారు. మూడుసంవత్సరాలు దాటిపోయింది నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల జీతం పట్టుమని పదివేలు లేకుండా కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని శరత్ ఆవేదన చెందారు. ఇప్పటికైనా కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని లాభాల వాటా కనీసం 10!! అయినా కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి, ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రమేష్, నాగేశ్వరావు, స్వాతి, పవన్ చిట్టెమ్మ, కళావతి, రమాదేవి రమేష్, బాబు,తదితరులుపాల్గొన్నారు.

# విద్యుత్తు సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్

## అందించిన ఘనత కేసీఆర్ దే

## మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలనుకప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రే అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విమర్శించారు. గురువారం సత్తుపల్లిలో నిర్వహించిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూరాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ రంగంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలోమండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, తన బాధ్యతను



విస్మరించి అధికారులపై నెపం నెట్టడం బాధాకరమని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. అధికారులపై పట్టు సాధించలేకపోతున్న ముఖ్యమంత్రి, మీరు నా మాట వినట్లేదుఅంటూ వ్యాఖ్యానించడం పాలనలోని వైఫల్యానికి నిదర్శనమనివిమర్శించారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. గత నెల రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై ప్రజలు, రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా ఢిల్లీ పర్యటనలు, రాజకీయ కార్యకలాపాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో 7,778 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 19,450 మెగావాట్లకు పెంచినట్లు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు సరఫరా, పంపిణీ వ్యవస్థలను కూడా విస్తృతంగా అభివృద్ధి చేశామని వివరించారు. విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్కొత్తూరు ఉమామహేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కూసంపూడి రామారావు, మల్లూరి అంకమ్మరాజు, అమరవరపు కృష్ణారావు, మోదుగు పుల్లారావు, బెల్లంకొండ రాము, చాంద్ పాషా, పర్వతనేని వేణు, వల్లభనేని పవన్, నడ్డి ఆనందరావు, మేకల నరసింహారావు, జొన్నలగడ్డ విజయ్, మోరంపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు

పెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ తండాకు చెందిన తడికమళ్ల సత్యం, కొండ్రుపాడు గ్రామానికి చెందిన మోలుగుమాటి కిరణ్ కుమార్ లను గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సూరయ్య బంజర్ తండాకు చెందిన తడికమళ్ల రాముల ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోండ్రుపాడు యలమంచి రామచంద్రయ్య ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పనులు కల్పించండి

## రోజు కూలి రూ 600 లు ఇవ్వాలి

## బి కే ఎం యు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు

సత్తుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలీలందరికీ పనులు వెంటనే కల్పించి రోజు కూలి ఆరు వందలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో ఎండిఓ కార్యాలయంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ సందర్భంగా డిఆర్డిఏ పిడి ని గురువారం కలిసి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ జరుగుతున్న తీరు బాగాలేదని కూలీలకు న్యాయం జరిగే పద్ధతుల్లో అధికారులు పనిచేయాలని తూతూ మంత్రంగా జరిగే సోషల్ ఆడిట్ వల్ల కూలీలకు ఉప యోగం లేదని ఆయన అధికారులు ను నిలదీశారు. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనులు లేక ఇబ్బంది పడుతుంటే చోద్యం చూస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. బేతుపల్లి లో ఉపాధి కూలీలు పనులు చేసి ఆరు నెలలైనా కూలి డబ్బులు ఇవ్వ లేదని 5 కిలోమీటర్లు మించి దూరవెల్లి పనిచేసిన కూలీలకు ఇంతవరకు ఆటో చార్జి లేవలేదని కూలీలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామ పంచాయతీల్లో వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లు ఏర్పాటు చేయాలని పనులు జరిగే ప్రదేశాల్లో టెంటు మంచినీళ్లు ఓఆర్ఎస్ ఇవ్వాలని గడ్డపార ఇరవై రూపాయలు తట్టకు పది రూపాయలు పారుకు పది రూపాయలు రోజుకి ఇవ్వాలని రెండు సార్లు ఫోటో తీసే విధానం ఎంఎంఐ సిస్టం రద్దు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని కూలీలకు 200 రోజులు పనులు కల్పించాలని ఆయన ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఈజీఎస్ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై క్షేత్ర స్థాయిలో

# మండల అధికారుల బృందం విచారణ

నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: గ్రామాలలో గత ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో లబ్ధిదారులు ఉంటున్నారా లేదా ఎవరికైనా విక్రయించారా, కొనుగోలు చేసిన వారు అర్హులేనా, అసంపూర్తిగా ఉన్న ఇళ్ల పై నివేదిక ను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు శంకరగిరితండా, కట్టుకొమ్ముతండా గ్రామాలలో గురువారం జాయింట్ వెరిఫికేషన్ బృందంగా నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, గృహ నిర్మాణశాఖ ఏఈ యాకయ్యలు పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి పరిశీలించారు. గత ప్రభుత్వం హాయంలో అందించిన డబుల్ బెడ్



రూమ్ ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉంటున్నారా లేక ఇతరులకు అద్దెకు ఇచ్చారా లేక విక్రయిస్తే కొనుగోలు చేసిన వారు అర్హులేనా అనే వివరాలను అధికారుల బృందం విచారణ జరిపి వివరాలు సేకరించారు. ఇళ్లు తీసుకున్నప్పటి నుంచి ఇళ్లలో ఉండకుండా ఎవరైనా ఉన్నారా ఉంటే కారణాలు తదితర వివరాలను అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా నేలకొండపల్లి పంచాయతీ పరిధిలోని సింగారెడ్డిపాలెం లోని డబుల్ బెడ్ రూమ్ జీ ప్లస్ 2, శంకరగిరితండా లోని 30, గువ్వలగూడెం లోని 30 ఇళ్ల ను క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థితిగతులను క్షేత్ర స్థాయిలో పరిస్థితుల పై వారు ఆరా తీశారు. అసంపూర్తిగా ఉంటే అవి ఏ స్టేజీ లో ఉన్నాయి. వాటికి విద్యుత్ సౌకర్యం ఉందా, డ్రైయినేజీలు ఉన్నాయా, అసంపూర్తిగా ఉన్న ఇళ్లు పూర్తి కావటానికి ఎంత ఖర్చు అవుతుందనే అంచనా ప్రతిపాదనల నివేదికను వారు సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం భూములను పరిశీలించిన ఆర్డీవో

నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: నేలకొండపల్లి లోని బౌద్ధక్షేత్రం అభివృద్ధికి కార్యచరణను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్ గురువారం పర్యటించారు. బౌద్ధక్షేత్రం అభివృద్ధికి రూ.4.26 కోట్ల ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు అభివృద్ధి ప్రణాళికలకు డిజైన్ చేశారు. అందుకు అవసరమైన భూముల కోసం పరిసర ప్రాంతాల లోని భూములను పరిశీలించారు. బౌద్ధక్షేత్రం మొత్తం 55.23



ఎకరాలు ఉండాల్సి ఉంది. కానీ 51.23 ఎకరాలు మాత్రమే ఉంది. మిగతా నాలుగు ఎకరాల భూమి ఎక్కడ ఉంది, ఏమైనా ఆక్రమణ జరిగిందా, జరిగితే ఎవరి ఆధీనంలో ఉంది అనే విషయాల పై ఆర్డీవో ఆరా తీశారు. 55.23 ఎకరాల భూమి ఉందని అందుకు తగ్గట్టుగా పురావస్తు శాఖ అధికారులు మాస్టర్ ప్లాన్ ను మ్యాపింగ్ చేశారు. బౌద్ధక్షేత్రంకు చెందిన భూముల వివరాలను ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో ఉన్న భూములవివరాల నివేదిక ను జిల్లా కలెక్టర్ కు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్, మండల రెవిన్యూ ఇన్స్ పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు, సర్వేయర్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలి...

### కూసుమంచి ఏడిఏ రాజేష్

కూసుమంచి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త ) : రైతులంతా యాసంగి సాగులో వరి వేయొద్దని ప్రత్యామ్నాయ పంటలే సాగు చేయాలని కూసుమంచి ఏడిఏ రాజేష్ రైతులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలోని కిష్టాపురం, నరసింహులగూడెం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..యాసంగి సీజన్లో వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వరి సాగు విస్తీర్ణాన్ని పూర్తిగా తగ్గించి, నీటి లభ్యత, నేల స్వభావానికి అనుగుణంగా పెసర, మినుము, నువ్వులు, కుసుమ వంటి తక్కువ నీటి వినియోగం ఉన్న పంటలు, తక్కువ కాల పరిమితి ఉన్న ప్రత్యామ్నాయ



పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, పంటల వైవిధ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారి జానీ, గ్రామ సర్పంచ్ సైదులు, ఆ యా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు కోసం దరఖాస్తుల ఆహ్వానం..

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి: తహసీల్దార్ డి సైదులు

కూసుమంచి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త ) : వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవడానికి అర్హులైన పట్టభద్రుల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ డి సైదులు కోరారు. 31.10.2023వ తేదీకి నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హతను పూర్తి చేసిన అభ్యర్థులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడానికి





అర్హులని గురువారం సిబ్బంది తో జరిగిన సమావేశంలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 06.11.2026 కావున, అర్హత కలిగిన పట్టభద్రులు చివరి తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించి, ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరడమైనది. ఇట్టి సమావేశం నందు తహశీల్దార్ డి. సైదులు, యం. పి. డి. ఓ టీ . జస్వంత్ కుమార్, నాయబ్ తహశీల్దార్ పటాన్ ఖాజా మొహినుద్దీన్ ఖాన్, యం. పి. ఓ హనుమంతరావు, మండల గిర్దవార్ రాము, జ్యోతి, జి పి ఓ లు , పంచాయతీ సెక్రటరీలు, బీ ఎల్ ఓ లు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెనుబల్లి, ప్రభాతవా ర్త పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2004 2006 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన ఆర్ట్స్ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపల్ బండి రామచంద్రారెడ్డి, ప్రస్తుత నేలకొండ పల్లి ప్రిన్సిపల్ ఎల్ వెంకటేశ్వర్లు, కామర్స్ లెక్చరర్ సరళ ఝాన్సీ రాణి, ఇంగ్లీష్ లెక్చరర్ రాజగోపాల్, హిస్టరీ లెక్చరర్ వినోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీనుగు రత్నాకర్ లను విద్యార్థులు సన్మానించారు.




## కర్నాటి కృష్ణయ్య వర్ధంతి సభను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ జిల్లా నాయకులు, మాజీ శాసనసభ్యులు అమరజీవి కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు గురువారం నేలకొండపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. భూమి, భుక్తి, విముక్తి కోసం కర్నాటి కృష్ణయ్య సాగించిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. అమరజీవి కర్నాటి కృష్ణ య్య ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ ఎంఎల్ (మాస్లైన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దండి సురేష్ హాజరుకానున్నట్లు చెప్పారు. కర్నాటి కృష్ణయ్య వర్ధంతి సభకు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు పాల్గొన్నారు.

## సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలి



కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ వ్యక్తిగత నిర్ణయాలతో ఓటు చోరీ చేయటం సరైనది కాదని సిఐటియు జిల్లా నాయకురాలు పి.రమ్య, మండల కన్వీనర్ బాదావత్ శ్రీను పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన భారత రాజ్యాంగ హక్కును ఉల్లంఘించడం ఓటర్లను తొలగించడం ఇబ్బంది పెట్టడం సరైనది కాదని వారు అన్నారు. ఇప్పటికే సార్ పేరుతో అధికారులను ఇబ్బంది పెట్టి సర్వేల పేరుతో సర్వేలు చేయించి ఇబ్బంది పెడుతున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో తీసుకువచ్చిన విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించి జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే పదవి నుంచి తొలగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కొర్ర నీల,మంగీలాల్, సుమలత,విమల పుష్ప, కమలమ్మ,లీల,నిర్మల,బుజ్జి, అహల్య, లక్ష్మీ,కవిత, కళావతి,విజయ తదితరులు పాల్గొని జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు.

# రక్త పరీక్ష రిపోర్టులు రావా..

# రోగుల అవస్థలు!

**ప్రభుత్వ ఆసుపత్రి ల్యాబ్‌లో షుగర్ పరీక్షలపై రోగుల ఆవేదన**

**తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌లో ప్రతిసారి సిమెన్స్ యంత్ర సమ?**

**నిలిచిపోయిన ఇమ్యూనిటి, బయో కెమిస్ట్రీ పరీక్షలు**

**అధికారుల నిర్లక్ష్యం రోగులకు శాపమా..**







ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త)

ఖమ్మం ప్రభుత్వ జనరక ఆసుపత్రుల్లో పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో కొన్ని సేవలు రోగులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ల్యాబొరేటరీ పరీక్షలు, రిపోర్టుల జారీలో జాప్యం రోగులను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఖమ్మం నగరానికి చెందిన పేషెంట్ ఈ నెల 5వ తేదీన షుగర్ పరీక్షకు రక్త నమూనా ఇచ్చినప్పటికీ రిపోర్టు అందలేదు. దీంతో తిరిగి ఈ నెల 8వ తేదీన మరోసారి పరీక్ష చేయించుకున్నట్లు బాధితుడు తెలిపాడు. అయినప్పటికీ ఈ నెల 15వ తేదీన ఆసుపత్రికి వెళ్లి రిపోర్టు గురించి ఆరా తీయగా.. కంప్యూటర్‌లో వివరాలు/రిపోర్టు కనిపించడం లేదని ల్యాబ్ సిబ్బంది సమాధానం ఇవ్వగా బాధితిరాలు ఒక్కసారిగా అసహనం వ్యక్త పరిచారు.

ఒక సాధారణ షుగర్ పరీక్ష రిపోర్టు కోసం రోజుల తరబడి ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి రావడంతో పేషెంట్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ల్యాబ్ సిబ్బందిని ప్రశ్నించిన సమయంలో నిరుత్సాహానికి గురై ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

**ఇమ్యూనిటీ,బయో కెమిస్ట్రీ పరీక్షలకు బ్రేక్?**

మరోవైపు తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌లో ఇమ్యూనిటీ, బయో కెమిస్ట్రీ పరీక్షలు నిర్వహించే సిమెన్స్ పరికరాలు ప్రతిసారి మొరాయించడం తద్వారా థైరాయిడ్ పరీక్షలు అందుబాటులో లేకపోవడం కూడా రోగులకు ఇబ్బందిగా మారిందనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. సంబంధిత యంత్రంలో సాంకేతిక సమస్య కారణంగానే పరీక్షలు చేయలేకపోతున్నట్లు సిబ్బంది చెబుతున్నట్లు సమాచారం.

థైరాయిడ్‌కు సంబంధించిన గి3, గి4, గిళీబీ వంటి పరీక్షలు వైద్యుల సూచన మేరకు చేయించుకోవాల్సిన పరిస్థితిలో.. హబ్‌లో పరీక్షలు నిలిచిపోతే రోగులు ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో ఉచితంగా అందాల్సిన పరీక్షల కోసం బయట డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలోనూ తెలంగాణలోని కొన్ని డయాగ్నస్టిక్ హబ్‌లలో యంత్రాలు, సర్వర్, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షలు నిలిచిపోయిన సందర్భాలు వెలుగులోకి వచ్చాయి.

**అధికారులు స్పందించాలి**

ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్న రోగులకు సకాలంలో రిపోర్టులు అందేలా డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని, రిపోర్టు కనిపించకపోతే నమూనా ఎక్కడ ఉంది, పరీక్ష జరిగిందా లేదా అనే వివరాలు వెంటనే తెలుసుకునే విధానం ఉండాలని రోగులు కోరుతున్నారు.

అదేవిధంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌లో పనిచేయని యంత్రాలను వెంటనే మరమ్మతు చేసి, అవసరమైతే ప్రత్యామ్నాయ యంత్రం ద్వారా పరీక్షలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. పేద, మధ్యతరగతి రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారం కావడంతో ల్యాబ్ సేవల్లో అంతరాయం లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పరీక్ష చేయించుకున్న తర్వాత రిపోర్టు కోసం రోజులు తిరగాల్సిన పరిస్థితి రాకూడదు. యంత్రం పనిచేయకపోతే ప్రత్యామ్నాయంగా పరీక్షలు నిర్వహించాలి. లేదంటే ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం దెబ్బతింటుంది" అని రోగులు అంటున్నారు.

సంబంధిత అధికారులు దీనిపై స్పందించి వాస్తవ పరిస్థితిని వెల్లడించడంతో పాటు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి పేరుతో మాయాజాలం

**ఇల్లందులో అడ్డగోలుగా అక్రమ వెంచర్ దందా!**

**షెడ్యూల్ ప్రాంతంలో ప్లాట్ల పేరుతో కోట్లు దండుకుంటున్న ... దళారులు**

**బొజ్జాయిగూడెంలో ఏజెన్సీ నిబంధనలు వర్తించవా..**

**అధికారుల కనుసన్నల్లో అమ్మకాలు జరుతున్నట్లు అనుమానాలు..**

**కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిందే!**

ఇల్లందు, ప్రభాతవార్త:

అతని నామం వెంకటేశ్వర ది వెంకటేశ్వర స్వామి ది.. అంత పవిత్రమైన పేరు పెట్టుకుని చేసే పని మాత్రం అపవిత్రం.. అతని దురాశకు సామాన్య మధ్యతరగతి ప్రజలు బలిగాపోతున్నారు.. గార్ల మండలానికి చెందిన ఓ అధికార పార్టీ నేత మంత్రి అనుచరుడు అంటూ ఇల్లందు మండలంలో అక్రమ ప్లాట్ల విక్రయానికి తినలేపాడు..

అయితే మంత్రి పేరు చెబితే అధికారులు వెనక్కి తగ్గుతారా? నిబంధనలను పక్కనపెట్టి వెంచర్లు ఏర్పాటు చేసుకోవచ్చా? అనుమతులు ఉన్నాయో లేదో తెలియకుండానే అమాయక ప్రజలకు ప్లాట్లు విక్రయించవచ్చా? ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వెలుగుచూస్తున్నట్లు చెబుతున్న వెంచర్ వ్యవహారం ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలకు తావిస్తోంది. వెంచర్‌కు అవసరమైన అనుమతులు, భూమి వినియోగానికి సంబంధించిన చట్టబద్ధత, లేఅవుట్ ఆమోదం వంటి అంశాలపై స్పష్టత లేకుండానే ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**పేరు పెద్దది.. అనుమతుల సంగతేంటి?**

ప్రజలకు సొంతింటి స్థలం ఉండాలనే ఆశ సహజం. కష్టపడి సంపాదించిన డబ్బుతో ఒక చిన్న ప్లాటు కొనుగోలు చేసి భవిష్యత్తుకు భరోసా ఏర్పరుచుకోవాలని ప్రతి కుటుంబం భావిస్తుంది. ఈ ప్రజల ఆశలనే కొందరు వ్యాపార అవకాశంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. వెంచర్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత శాఖల అనుమతులు, ఆమోదిత లేఅవుట్, భూమికి సంబంధించిన హక్కు పత్రాలు, అవసరమైన ఇతర ధ్రువపత్రాలు పరిశీలించాలి. కానీ బొజ్జాయిగూడెం పరిధిలోని సదరు వెంచర్‌కు సంబంధించి ఈ అంశాలపై స్పష్టత ఉందా? అనుమతులు పొందిన తర్వాతే విక్రయాలు చేపడుతున్నారా? అనే ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి.

**మంత్రి పేరు చెప్పి ఒత్తిడి చేస్తున్నారా?**

వెంచర్ వ్యవహారంలో మంత్రి పేరు ప్రస్తావనకు వస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరిం చుకుంది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారా? లేక మంత్రి పేరు కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వినియోగిస్తున్నారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. మంత్రి పేరు వినిపించిందనే కారణంతోనే ఆరోపణలను నిజమని భావించలేం. అదే సమయంలో, రాజకీయ పలుకుబడి మాటున నిబంధనల ఉల్లంఘన జరిగితే సంబంధిత అధికారులు ప్రేక్షకపాత్ర వహించకూడదు. ఆరోపణల్లో వాస్తవమెంత? అనుమతుల పరిస్థితి ఏమిటి? బాధ్యులెవరు? అనే అంశాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి.

**ఏజెన్సీ ప్రాంతంలో భూ లావాదేవీలపై నిఘా ఏదీ?**

ఇల్లందు పరిసర ప్రాంతాలు షెడ్యూల్డ్ ఏరియా పరిధిలోకి రావడంతో భూముల లావాదేవీల విషయంలో వర్తించే చట్టాలు, గిరిజన భూముల రక్షణ నిబంధనలు, సంబంధిత అనుమతులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. భూమి ఉన్న ప్రాంతం, దాని స్వభావం, యాజమాన్య హక్కులు, వర్తించే చట్టాల ఆధారంగా ప్రతి లావాదేవీని పరిశీలించాలి. ముఖ్యంగా గిరిజనుల భూముల విషయంలో చట్టవిరుద్ధమైన బదలాయింపులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. బొజ్జాయిగూడెం పరిధిలోని ఈ వెంచర్‌కు సంబంధించి భూమి రికార్డులు, లేఅవుట్ అనుమతులు, విక్రయాల చట్టబద్ధతను పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**కొనుగోలుదారులారా.. తస్మాత్ జాగ్రత్త!**

తక్కువ ధరకు ప్లాటు వస్తోందనో, పలుకుబడి ఉన్నవారు వెంచర్ నిర్వహిస్తున్నారనో, పరిచయస్తులు సూచించారనో తొందరపడి డబ్బులు చెల్లిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ప్లాటు కొనుగోలు చేసే ముందు భూమి యాజమాన్య పత్రాలు, సంబంధిత శాఖల అనుమతులు, ఆమోదిత లేఅవుట్, సర్వే వివరాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలపై స్పష్టత తీసుకోవాలి. అవసరమైతే న్యాయ నిపుణుల సలహా పొందాలి. కేవలం వెంచర్ నిర్వాహకులు చెప్పే మాటలను నమ్మి జీవితకాలపు సంపాదనను పెట్టుబడిగా పెట్టకూడదు.

**అధికారుల విచారణతోనే అసలు నిజాలు వెలుగులోకి!**

బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సదరు వెంచర్‌పై జిల్లా రెవెన్యూ అధికారులు, సంబంధిత పంచాయతీ అధికారులు, పట్టణాభివృద్ధి లేదా లేఅవుట్ అనుమతులకు బాధ్యత వహించే శాఖలు సమన్వయంతో విచారణ చేపట్టాలి. భూమి రికార్డులు, అనుమతులు, విక్రయ పత్రాలు, వర్తించే ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధితులు నష్టపోకుండా తగిన చర్యలు చేపట్టాలి.

# బతుకమ్మ పాటల్లో తెలంగాణ మట్టి పరిమళం

**మహిళల భావోద్వేగాలకు అద్దం పట్టే జానపద గేయాలు..**

**చప్పట్ల సవ్వడిలో లయబద్ధంగా అడుగులు.**

**బతుకమ్మ పాటలే తెలంగాణ సంస్కృతికి ప్రాణం..**

**తరతరాలుగా మౌఖిక సంపదగా కొనసాగుతున్న జానపద గేయాలు**

ఏన్కూరు, : ప్రభాతవార్త

:ఎలాంటి సంగీత వాయిద్యాలు అవసరం లేదు..కృత్రిమ సంగీతపు హంగులు అక్కర్లేదు..మహిళల చేతుల చప్ప ట్లు..వందలాది కాళ్ల అడుగుల లయబద్ధమైన కదలికలు తోడైతే చాలు..బతుకమ్మ పాటలు పల్లె పల్లెన పరవశాన్ని నింపుతాయి.తెలంగాణ సంస్కృతి..సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో జానపద గేయాలకు ప్రత్యేక స్థానం ఉంది.తరతరాలుగా మహిళల నోటి నుంచి వెలువడుతూ వస్తున్న ఈ పాటలు పల్లె జీవన విధానా న్ని..కుటుంబ అనుబంధాలను..మహిళల మనోభావాలను ప్రతిబింబిస్తున్నాయి. మహిళల భావోద్వేగాలకు అద్దం: బతుకమ్మ పాటలు శతాబ్దాలుగా మహిళల భావోద్వేగాలను..పల్లె జీవన అనుభవాలను ప్రతిబింబిస్తున్నాయి.అక్షరజ్ఞానంతో సంబంధం లేకుండా అమ్మల నుంచి కూతుళ్లకు..అమ్మమ్మల నుంచి మనవరాళ్లకు మౌఖికంగా సంక్రమి స్తూ వస్తున్నాయి.తెలంగాణ జానపద సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న ఈ గేయాలు రాష్ట్ర సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.గ్రామీణ జీవన సౌందర్యం..వ్యవసాయ సంస్కృతి..కుటుంబ బంధాలు.. మహిళల ఆత్మీయత ఈ పాటల్లో అంతర్లీనంగా కనిపిస్తాయి.చప్పట్ల సవ్వడిలో లయబద్ధమైన అడుగులు :బతుక మ్మ



పాటలు పాడే విధానం ప్రత్యేకంగా ఉంటుంది.ముందుగా అనుభవం ఉన్న మహిళ పాటను ప్రారంభిస్తే..మిగిలి న మహిళలు ఆమెను అనుసరిస్తూ గొంతు కలుపుతారు.వృత్తాకారంలో తిరుగుతూ చేతులతో చప్పట్లు కొడుతూ లయబద్ధంగా అడుగులు వేస్తారు.పాటలోని వేగానికి అనుగుణంగా చప్పట్ల శబ్దం..అడుగుల కదలికలు సమన్వ యంగా సాగుతాయి.కాళ్ల గజ్జెల సవ్వడి..మహిళల గొంతుల్లోని సహజమైన యాస..శ్రావ్యత పాటలకు మరింత అందాన్ని తీసుకొస్తాయి.పాటల చరణాల చివర వచ్చే ఉయ్యాల్లో..చందమామ్మ..గుమ్మడ్డివంటి పదాలు ప్రత్యేక మైన లయను, శ్రావ్యతను అందిస్తాయి.ఈ పదాల పునరావృతం పాటలకు మరింత ఆకర్షణను తీసుకొస్తూ బతుక మ్మ వేడుకల్లో ఉత్సాహాన్ని నింపుతుంది. పౌరాణిక గాథల నుంచి పల్లె కష్టసుఖాల వరకు :బతుకమ్మ పాటల్లోని సా హిత్యం ఎంతో వైవిధ్యభరితంగా ఉంటుంది.ఒకవైపు రామాయణం..భాగవతం వంటి పౌ రాణిక గాథలకు సంబం ధించిన అంశాలు..శ్రీరాముడు..సీతమ్మ కల్యాణం,లక్ష్మీదేవి వంటి దైవ సంబంధిత కథనాలు వినిపిస్తాయి.మరో వై పు పల్లె మహిళల నిత్యజీవితంలోని కష్టసుఖాలు..అత్తాకోడళ్ల మధ్య

సరదా సంభాషణలు, ఆడపడుచుల అలకలు..పుట్టింటిపై మమకారం..తోబుట్టువుల అనుబంధాలు పాటల రూపంలో వ్యక్తమవుతాయి.అందుకే బతుకమ్మ పాటలు కేవలం పండుగ గేయాలుగానే కాకుండా..గ్రామీణ సమాజ జీవన చిత్రణకు ప్రతిబింబాలుగా నిలుస్తున్నా యి.సద్దుల బతుకమ్మలో వాయనం..సద్దుల పంపిణీ :సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రాంతీయ ఆచారాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.బతుకమ్మ నిమజ్జనం అనంతరం మహిళలు ఒకరికొకరు వాయనం ఇచ్చిపుచ్చుకుంటూ వసు పు..కుంకుమలు వంచుకుంటారు.ఇనిన వమ్మ వాయనం..పుచ్చుకుంటినమ్మ వాయనంఅంటూ పరస్పరం శుభాకాం క్షలు తెలుపుకుంటారు.ఇళ్ల నుంచి తీసుకొచ్చిన నువ్వుల సద్ది..పెరుగన్నం..పులిహోర తదితర సద్దులను ఒకచోట చేర్చి అందరూ పరస్పరం పంచుకుంటారు.ఈసంప్రదాయం బంధుత్వాలను బలోపేతం చేయడంతోపాటు..ఐక్యత..ఆత్మీయత..సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుంది.తరతరాలకు తరగని సాంస్కృతిక సంపద :కాలం మారుతున్నా బ తుకమ్మ పాటల ప్రాధాన్యం తగ్గడం లేదు.తెలంగాణ మట్టి వాసనను..మహిళల ఆత్మగౌరవాన్ని..పల్లె జీవన మాధు ర్యాన్ని చాటిచెప్పే ఈ జానపద గేయాలు రాష్ట్ర సాంస్కృతిక వారసత్వంలో అమూల్యమైన భాగంగా నిలుస్తున్నా యి.పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టూ తిరిగే మహిళల అడుగుల్లో కనిపించే ఐక్యత..గొంతుల్లో పలికే ఆత్మీయ త తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతున్నాయి.ఈ మౌఖిక సంపదను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చెప్పవచ్చు.

# పరిమళం మాటున..ప్రమాదం...!

**రూమ్..ఫ్రెష్ నర్లతో ఊపిరికి ముప్పు.**

**తీపి..వాసనల మాటున రసాయనాల ఘాటు.**

**కార్లు..బాత్ రూములు..పడక గదుల్లో మితిమీరిన వాడకం.**

**ఆస్తమా..అలర్జీ బాధితుల్లో మరింత తీవ్ర ప్రభావం. గాలి ప్రసరణే రక్షణ..**

**కృత్రమ వాసనలకు దూరంగా ఉండాలంటున్న నిపుణులు.**

ఏన్కూరు, , ప్రభాత వార్త

:ఇల్లు పరిమళభరితంగా ఉండాలనో..అతిథులు వచ్చినప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణము కల్పించాలనో రూ మ్ ఫ్రెష్ నర్లు..సువాసన స్ప్రేలు ఆటోమేటిక్ డిఫ్యూజర్లు వాడుతున్నారా? కారులో దుర్వాసన పోవాలంటూ సెంట్ స్ప్రేలు..బాత్ రూమ్ లో పరిమళం కోసం..ఫ్రెష్ సువాసన కోసం..డిఫ్యూజర్లు..ఇలా ఇంటి నిండా..కృత్రమ పరిమ ళాలు వెదజల్లుతున్నాయా? అయితే అప్రమత్తంగా ఉండాల్సిందే..కంటికి కనిపించని రసాయనాలు..గాలిలో కలు స్తూ ఇండోర్ వాయు నాణ్యతను దెబ్బతీసే అవకాశం ఉందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సువాసన ఉత్పత్తు



లు..అనేక అస్థిర సేంద్రియ సమ్మేళనాలను (వివోసీలు) విడుదల చేయగలవని పరిశోధనలు గుర్తించాయి.కొన్ని ఉ త్పత్తులు గాలిలోని ఓజోన్ తో చర్య జరిపి..సూక్ష్మ కణాలు..ఫార్మాల్డి హైడ్ వంటి కాలుష్య కారణాలను ఏర్పరచే అవకాశం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాసన వెనుక విష వాయువులు !... రూమ్ ఫ్రెష్ నర్ అంటే కేవలం..పరిమళమే కాదు..వాటి సూత్రీకరణను బట్టి వివోసీలు..సువాసన రసాయనాలు.. ద్రావకాలు తదితర పదార్థాలు గాలిలోకి విడుదల కావచ్చు.కొన్ని సువా సన ఉత్పత్తుల్లో వందకు పైగా..వీవోసీలు వెలువడినట్లు పరిశోధనలో నమోదయింది.ఖిఖిసహజంఖిఖి గ్రీన్ వంటి పేర్లతో విక్రయించే కొన్ని ఉత్పత్తులు కూడా కొన్ని ర సాయనాలను విడుదల చేయవచ్చని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. మూసిన గదులలో

ముప్పు ఎక్కువ.. కిటికీలు మూసివేసి..గాలి ప్రసరణ తక్కువగా ఉండే గదుల్లో ఫ్రెష్ నర్లు డిఫ్యూజర్లు నిరంతరం ఉపయోగిస్తే సువా సన రసాయనాల సాంద్రత పెరిగే అవకాశం ఉంది.ప్లగ్..ఇన్ సువాసన డిఫ్యూజర్ వినియోగంతో ఇంటి గాలిలో కొ న్ని సువాసన వీవోసీల స్థాయిలు గణనీయంగా పెరిగినట్లు ఒక అధ్య యనం గుర్తించింది. ఊపిరితిత్తులపై ప్రభావం.. సువాసన ఉత్పత్తుల నుంచి వెలువడే పదార్థాలు కొంత మందిలో ముక్కు..గొంతు కళ్లలో చికాకు..తలనొప్పి వంటి లక్షణాలను ప్రేరేపించవచ్చు.ముఖ్యంగా ఆస్తమా..అలర్జీలతో బాధపడేవారు సువా సన ఉత్పత్తుల పట్ల సున్నితం గా ఉండే అవకాశం ఉంది.అధ్యయనాలలో ఆస్తమా బాధితుల్లో సువాసన ఉత్పత్తు లకు గురైనప్పుడు శ్వాససంబంధిత ఇబ్బందులు..తలనొప్పి..ఆస్తమా లక్షణాలు పెరిగినట్లు నివేదికలు ఉన్నాయి. కొన్ని సువాసన ఉత్పత్తుల్లో కనిపించే రసాయనాలపై హార్మోన్ వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలు కొనసాగుతు న్నాయి.థాలేట్స్ వంటి కొన్ని రసాయనాలు ఎండో క్రైన్ వ్యవస్థను ప్రభావితం చేయగల పదార్థాలుగా పరిశోధనల లో గుర్తించబడ్డాయి.అయితే ప్రతి రూమ్ ఫ్రెష్ నర్ లో థాలేట్స్ లేదా ఇతర నిర్దిష్ట రసాయనాలు తప్పనిసరిగా ఉం టాయని చెప్పడం సరికాదు..ఉత్పత్తిని బట్టి పదార్థాల కూర్పు మారుతుంది. అగర బత్తి కూడా ప్రమాదమే.. సహజమైన పరిమళం అనే భావనతో అగరబత్తులను గంటల

తరబడి వెలిగిం చడం కూడా మంచిది కాదు..ఏ పదా ర్థమైన కాలినప్పుడు పొగ..సూక్ష్మ కనాలు..ఇతర దహన ఉత్పత్తులు..గాలి లోకి విడుదలవుతాయి.అగరబత్తుల ద హనం ద్వారా..సూక్ష్మ కణాలు..పాలిసైక్లిక్ ఆరోమాటిక్..హైడ్రో కార్బన్ ను లు వంటి కాలుష్య కారకాలు ఏర్పడ వ చ్చు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ..ఇతర పరిశోధనలు పేర్కొంటున్నాయి. వాసన కంటే ఖిఖివెంటిలేషన్ఖిఖి ముఖ్యం.. ఇంట్లో దుర్వాసన వస్తే దానిని ఫ్రెష్ నర్ తో కప్పిపుచ్చుకోవడం కంటే.. అసలు కారణాన్ని గుర్తించి తొలగించడం మం చిది.కిటికీలు తెరిచి..గాలి ప్రసరణ పెంచడం..తేమను నియంత్రించ డం..చెత్తను వెంటనే తొలగించడం..బాత్ రూ మ్ వంటి ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఇండోర్ గాలి నా ణ్యతను మెరుగుపరచవచ్చు.ఇంట్లో కాలుష్య కారకాలు పేరుకు పోకుండా సరియైన వెంటిలేషన్ కల్పించడం..కీల కమని పర్యావరణ ఆరోగ్య సంస్థలు సూచిస్తున్నాయి. పిల్లల గదుల్లో మరింత జాగ్రత్త.. చిన్నపిల్లలు..వృద్ధులు..ఆస్తమా లేదా..అలర్జీ ఉన్నవారు ఎక్కువ సమయం గడిపే గదుల్లో..బలమైన సువాసన.. స్ప్రేలు..నిరంతరం పనిచేసే డిఫ్యూజర్లు..పొగను ఉత్పత్తి చేసే పదార్థాల విని యోగాన్ని తగ్గించడం మంచిది.ఏదై నా ఉత్పత్తి వాడే ముందు లేబుల్ పై ఉన్న పదార్థములు..హెచ్చరికలు..విని యోగ సూచనలను తప్పనిసరిగా చదవాలి. పరిమళం తాత్కాలికం.. ఇల్లు సువాసనతో నిండాలనే కోరికతో ఊపిరి పీల్చే గాలినే కలుషితం చేసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా కార్లు..బాత్ రూములు..పడక గదులు వంటి చిన్న..మూసి ఉన్న ప్రదేశాల లో కృత్రిమ సువాసనల మి తిమీరిన వినియోగాన్ని తగ్గించి..సహజ గాలి ప్రసరణకు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యా నికి మేలు చేస్తుంది.

# క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష ఉచితంగా చేయడం చాలా గొప్ప విషయం

కామేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష చేపట్టడం చాలా గొప్ప విషయమని, క్యాన్సర్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చివరి దశ వచ్చేవరకు కూడా క్యాన్సర్ యొక్క లక్షణాలు బయటపడే అవకాశం లేదని, దానిని ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ ని రూపుమాపవచ్చు అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.గురువారం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరంలో నిర్వాహకులు గూడూరు సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావుతో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో గుండె జబ్బులు క్యాన్సర్లు, ఎప్పుడో ఎక్కడో ఎవరికో ఒకరికి వచ్చేది.కానీ ఈ రోజులలో అకస్మాత్తుగా అలాంటి జబ్బులు వచ్చి ప్రాణాలు పోతున్నాయని అన్నారు.క్యాన్సర్ లాంటి మహమ్మారి శరీరంలోకి వచ్చిందే తెలియని పరిస్థితి. అలాంటి జబ్బుని ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని పిలుపునిచ్చారు. శిబిరంలో క్యాన్సర్ టెస్టులు నిర్వహించి అప్పటికప్పుడే ఫలితాలు చెప్పడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ అనురాధ,మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,మాజీ ఎంపిటిసి బోడేపూడి అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పాటి వెంకటయ్య,ఎలమద్ది అప్పారావు,పాటిబండ్ల ప్రసాద్,గణిత ఉపాధ్యాయు డు గుండమల్ల వెంకటేశ్వర్లు ,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లైసెన్స్ లేని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు

## జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్

కారేపల్లి: అక్టోబర్ 15 ప్రభాతవార్త

లైసెన్స్ లేని వ్యాపారులపై దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇల్లందు మార్కెటింగ్ పరిధిలో సింగరేణి మండలం వస్తుందని సింగరేణి మండల పత్తి, ధాన్యం, మొక్కజొన్న, మిర్చి వంటి పంట ఉత్పత్తులను కొనుగోలుకు తప్పసరిగా వ్యాపారులు లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయదలిచిన వ్యాపారులు,మార్కెట్ కమిటీ నుండి లైసెన్స్ పొందిన తర్వాతనే ఉత్పత్తుల కొనుగోలు, నిల్వలు చేసుకోవాలని తెలిపారు. లైసెన్స్ లేకుండా పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం1966 ప్రకారం శిక్షార్హులన్నారు. లైసెన్స్ కోసం మార్కెట్ కమిటీ కార్యదర్శి సంప్రదించాలని కోరారు.

# ముత్యాలంపాడు బీటీ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి !

**కంకర రోడ్డుతో ప్రజలకు నరకయాతన**

**నిత్యం ప్రమాదాలు.. గిరిజన గ్రామాల రహదారిపై ఎందుకింత నిరక్ష్యం?**

**ఎమ్మెల్యే జారె చొరవ తీసుకుని పనులు పూర్తి చేయాలి**

**సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**




**ములకలపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

మండలంలోని ముత్యాలంపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు వాగుపై వంతెన నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్కే ఉమర్ మాట్లాడుతూ.. వంతెన నిర్మాణం అనంతరం రోడ్డు స్థాయికి అనుగుణంగా బీటీ రోడ్డు నిర్మించేందుకు పాత రోడ్డును తొలగించి, కొత్త రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయడంలో నిరక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రోడ్డు మొత్తం కంకర తేలడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ముత్యాలంపాడు, రాచన్నగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని ఏడు గ్రామాల ప్రజలు ఈ రహదారిపై ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వల్ల గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**గిరిజన గ్రామాలపై వివక్ష ఎందుకు?**

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కుంజా కృష్ణ మాట్లాడుతూ.. ముత్యాలంపాడు వంతెన నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం చాపరాలపల్లి పంచాయతీ పరిధిలోని కుమ్మరిపాడు వంతెన పనులు చేపట్టి పూర్తి చేసి ప్రారంభోత్సవం కూడా నిర్వహించారని గుర్తుచేశారు. అయితే ముత్యాలంపాడు రోడ్డు విషయంలో మాత్రం ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. గిరిజన గ్రామాల ప్రజలు అడిగేవారు ఎవరూ ఉండరనే ఉద్దేశంతోనే పనులను నిరక్ష్యం చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని అన్నారు. గిరిజన, గిరిజనేతర ప్రాంతాల విషయంలో కాంట్రాక్టర్లు వేర్వేరుగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే తక్షణమే స్పందించాలి**

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవ తీసుకుని ముత్యాలంపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నాయకులు కోరారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రహదారిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకన్న, ఇంటిక లక్ష్మమ్మ, మడివి సీతారాములు, ఊకే వెంకటేష్, ముత్యాలరావు, మడకం లలిత, అడపా పద్మ, మడివి నాగలక్ష్మమ్మ, సరోజిని, బొర్రా నాగమణి, ఈసం పున్నమ్మ, మడివి లక్ష్మమ్మ, రుక్మిణి, మడకం వెంకటమ్మ, మిడియం కమల తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# పొడియం వెంకటేశ్వర్లు దశదినకర్మలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు

**ములకలపల్లి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):**




మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో పొడియం వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొడియం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా డప్పు కళాకారులతో కలిసి తాటి వెంకటేశ్వర్లు డప్పు వాయించారు. ఈ కార్యక్రమంలో తాటి రాజారావు, కుంజ జగన్నాథం, మడివి రాంబాబు, కుంజ రాంబాబు, కుంజ రాజారావు, తాటి రంగన్న, తాటి రవి, తాటి భద్రం, మడకం నవీన్, పొడియం వీరనాగు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మగుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం ఋత్వికులు, దేవస్థాన అర్చకుల ఆధ్వర్యంలో ప్రాతఃకాలార్చన, శ్రీ లక్ష్మీ గణపతి అనుష్ఠానాలు, వేదపారాయణం, నవగ్రహ జపాలు, శ్రీ సూక్త-మన్యసూక్త పారాయణాలు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సువర్ణ పుష్పార్చన చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి చండీహోమం, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించగా, నేడు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. సాయంత్రం నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం అనంతరం శ్రీ గురుభక్తి ఆంజనేయ భక్తి సమాజం ఆధ్వర్యంలో కె. సునిత (పాల్వంచ) బృందం భజన కార్యక్రమాన్ని నిర్వహించింది. దేవస్థాన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం (అక్టోబర్ 16) మూల నక్షత్రం సందర్భంగా ఉదయం 10 గంటలకు విద్యారూపిణి శ్రీ సరస్వతీదేవి పూజ, అమ్మవారికి అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించనున్నారు. ఉత్సవాల ఆరవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# సింగరేణి కుటుంబాల్లో బతుకమ్మ సందడి!

**రుద్రంపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో నిత్యం బొగ్గు గనులతో బిజీగా ఉండే సింగరేణి ఉద్యోగుల కుటుంబాల్లో బతుకమ్మ సంబరాలు నింపేందుకు కొత్తగూడెం ఏరియా యాజమాన్యం సిద్ధమైంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడిపేలా శుక్రవారం (అక్టోబర్ 16) రుద్రంపూర్ ప్రగతివనంలో బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించనున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ, సేవ అధ్యక్షురాలు సీహెచ్ గీతారాణి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చే మహిళలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. సేవ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఆసక్తి ఉన్నవారికి ఫుడ్ స్టాళ్ల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించారు. కుటుంబ బంధాలకు వేదికగా.. పని ఒత్తిళ్లకు దూరంగా కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతూ తెలంగాణ పండుగ సంప్రదాయాలను చాటిచెప్పడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, సేవ సభ్యులు తమ కుటుంబాలతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# మున్సిపల్ కార్మికులకు ఒక నెల పెండింగ్ జీతం చెల్లింపు

**చైర్మన్ మోహన్ నాయక్ కి , కమిషనర్ సాయి కృష్ణారెడ్డి కి సిబ్బంది కృతజ్ఞతలు**

**కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ జీతాల్లో ఒక నెల జీతాన్ని అందించడంతో మున్సిపల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. పండుగ సమయంలో జీతం అందేలా చర్యలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ కి, మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పండుగ వేళ జీతం అందించడం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కార్మికులు పేర్కొంటూ, తమకు సహకరించిన చైర్మన్, కమిషనర్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచేది బిజెపి నే

**నపెనుబల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచేది బిజెపినే అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం వి.ఎం బంజర్ లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి , ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి పార్టీ గెలవబోతుందని అన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అభ్యర్థిని గెలిపిస్తే దాన్ని ఎమ్మెల్యే పదవి కోసం తృణపాయంగా భావించి పల్లా రాజేశ్వర్ రెడ్డి వదిలేసారని, తర్వాత గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వేరే పార్టీ పెట్టుకున్నారని, పట్టభద్రుల స్థానం అంటే ఈ రెండు పార్టీలకు లెక్కే లేదన్నారు. కాబట్టి చదువుకున్న విజ్ఞులైన పట్టభద్రులందరూ ఈసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి ఓటు వేయటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతి లో కూరుకుపోయిన బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్లు దగ్గరకి వెళ్లి ఓటు నమోదును విస్తృతంగా చేస్తున్నారని, ప్రతి గ్రాడ్యుయేట్ భారతీయ జనతా పార్టీని ఆదరిస్తామని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో మరియు పోలింగ్ బూత్ స్థాయిలో అంచలవారిగా ఓటు నమోదుపై కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల వీరంరాజు ,జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ నియోజకవర్గ కన్వీనర్ పర్సా రాంబాబు, పెనుబల్లి మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు, కల్లూరు మండల అధ్యక్షులు పసుపులేటి సుబ్బారావు, తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, సత్తుపల్లి మండలాధ్యక్షులు సాలి శివ, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణావత్ విజయ్ ,వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# భూముల రీసర్వే ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్

**కల్లూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

కల్లూరు మండలం రఘునాథగూడెం గ్రామంలోని సెక్టార్-2లో నిర్వహిస్తున్న భూముల రీసర్వే ప్రక్రియను గురువారం సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి, రీసర్వే పనుల పురోగతి, భూముల వివరాలు మరియు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.



# సింగరేణి విద్యుత్ భద్రతపై డీజీఎంఎస్ గురి !

**సీనియర్ల అనుభవాన్ని**
**జూనియర్లకు అందించాలి**
**సిబ్బంది కొరతను అధిగమించాలి**
**ప్రమాదాల నివారణకు**
**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు,**
**నిరంతర తనిఖీలు తప్పనిసరి**

రుద్రంపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

గనుల్లో బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో.. కార్మికుల భద్రత కూడా అంతే కీలకం. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థల్లో తలెత్తే లోపాలు ప్రాణాపాయ ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉండటంతో సింగరేణిలో ఎలక్ట్రికల్ భద్రతా ప్రమాణాల అమలుపై అధికారులు దృష్టి సారించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, సిబ్బందికి నిరంతర శిక్షణ అందించడం, పరికరాల పనితీరును పర్యవేక్షి ంచడం వంటి అంశాలపై గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ బృందం పాల్గొన్న ఈ సమావేశంలో గనులు, వర్క్‌షాపుల్లో విద్యుత్ భద్రతకు సంబంధించిన పరిస్థితులను




సమీక్షి ంచారు. ఎలక్ట్రికల్ విభాగం అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందితో చర్చించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

**సిబ్బంది కొరతపై ప్రత్యేక దృష్టి**

విద్యుత్ విభాగంలో అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండటం ప్రమాదాల నివారణలో కీలకమని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ షేక్ నాగుల్ మీరా పేర్కొన్నారు. ఖాళీలను భర్తీ చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. సీనియర్ ఉద్యోగులు పదవీ విరమణకు చేరువవుతున్న నేపథ్యంలో వారి అనుభవాన్ని జూనియర్ ఉద్యోగులకు బదిలీ చేసేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని, భద్రతా వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు.

**నిబంధనల అమలులో రాజీ వద్దు**

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ దేవ్ కిషన్ శర్మ మాట్లాడుతూ ఉపరితల గనుల్లో తగినంత మంది సూపర్‌వైజర్లు ఉండేలా చూడాలని సూచించారు. ప్రామాణిక నిర్వహణ విధానాలను (ఎస్‌ఓపీలు) తప్పని సరిగా పాటించడంతోపాటు యంత్ర పరికరాల నాణ్యతను ఎప్పటిక ప్పుడు పరిశీలించాలన్నారు. భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించడంతోనే సరిపెట్టకుండా.. వాటిలో తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా లేదా అన్నది సమీక్షి ంచాలని పేర్కొన్నారు.

**భద్రతా చర్యలపై సమీక్ష**

డీజీఎంఎస్ (ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ అధికారి కే. మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ భద్రతకు సంబంధించి అధికారులు, సూపర్‌వైజర్లు, ఎలక్ట్రీషియన్లకు అవగాహన కల్పించడంతోపాటు వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ వెంకటరమణ, ఎస్‌వో టు జీఎం ఎం. గోవిందరావు, ఏరియా ఇంజినీర్ వి. రామకృష్ణ, డీజీఎం (ఈ అండ్ ఎం) జే. క్రిస్టఫర్, గని ఏజెంట్ రామ్ భరోజ్ మహతో, డీజీఎంఎస్ అధికారులు, వివిధ గనులు, విభాగాల రక్షణాధికారులు, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు, ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కేటాయింపునకు 170 మంది దరఖాస్తు

**కౌన్సెలింగ్‌కు 70 మంది దుమ్మా..**

**హాజరైన మరో 30 మంది వెనక్కి**

రుద్రంపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు ప్రక్రియ ఆసక్తికరంగా సాగింది. క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న 170 మందిలో కేవలం 70 మంది మాత్రమే తమకు కేటాయించిన క్వార్టర్స్‌ను స్వీకరించారు. మరో 30 మంది కౌన్సెలింగ్‌కు హాజరైనా క్వార్టర్స్ తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. మిగిలిన 70 మంది కౌన్సెలింగ్‌కు హాజరుకాలేదు. గురువారం నిర్వహించిన ఈ ప్రక్రియలో ఉద్యోగుల అర్హతలు, కేటగిరీ, హోదాను పరిగణనలోకి తీసుకుని క్వార్టర్స్ కేటాయించినట్లు సింగరేణి యాజమాన్యం తెలిపింది. కేటాయింపుల్లో పారదర్శకత పాటించినట్లు పేర్కొంది. కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం ఎం. గోవిందరావు, డీజీఎం (సివిల్) రాజేంద్రకుమార్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ జి. హరీష్‌తోపాటు ఏఐటీయూసీ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రంపూర్ ఆర్సీహెచ్‌పీలో శరన్నవరాత్రి వేడుకలు

**అన్నదానంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్**

రుద్రంపూర్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్సీ హెచ్‌పీ)లో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్సీ హెచ్‌పీ హెచ్‌వోడీ లింగ ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ సేవ అన్నదాన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్మికులు ఐకమత్యంతో పండుగలు జరుపుకుంటూ సంస్థ అభివృద్ధికి, ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్మిక ప్రతినిధులు, ఆర్సీ హెచ్‌పీ అధికారులు, సిబ్బంది, డీఎల్ఆర్ కార్మికులు, ట్రేడ్ అప్రెంటిస్‌లు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# రైతులకు అందుబాటులోకి శ్రీ చక్ర కాటన్ ఇండస్ట్రీ!

**పరిశ్రమలతోనే ప్రాంతీయ అభివృద్ధి!**
**పత్తి రైతులకు న్యాయమైన**
**ధర అందించాలి**
**శ్రీ చక్ర కాటన్ ఇండస్ట్రీని ప్రారంభించిన**
**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**48 మిషన్లతో రోజుకు 3 వేల క్వింటాళ్ల**
**ఉత్పత్తి సామర్థ్యం**
**స్థానిక యువతకు ఉపాధి.. రైతులకు**
**అందుబాటులోకి పరిశ్రమ**
**దూర ప్రాంతాలకు వెళ్లే శ్రమ,**
**రవాణా ఖర్చులకు చెక్!**

సుజాతనగర్, అక్టోబర్ 15 ప్రభాత వార్త:

పత్తి రైతులకు స్థానికంగానే మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించాలనే లక్ష్యంతో సుజాతనగర్ మండలం దేగలమడుగు ప్రాంతంలో శ్రీ చక్ర కాటన్ ఇండస్ట్రీ గురువారం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆధునిక యంత్రాలతో భారీ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ పరిశ్రమ అందుబాటులోకి రావడంతో స్థానిక పత్తి రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రైతుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు ప్రొప్రైటర్ మల్లారెడ్డి తెలిపారు.

**పరిశ్రమలతోనే ఆర్థికాభివృద్ధి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సుజాతనగర్



కార్పొరేషన్‌గా ఆవిర్భవించిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. స్థానికంగా పారిశ్రామిక యూనిట్లు విస్తరిస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ప్రాంతం అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**పత్తి రైతులకు న్యాయమైన ధర అందించాలి**

ఎంతో శ్రమకోర్చి పంట పండించే పత్తి రైతుల ప్రయోజనాలకు శ్రీ చక్ర కాటన్ పరిశ్రమ యాజమాన్యం ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు పండించిన పత్తికి నాణ్యతకు తగిన న్యాయమైన ధర అందించేందుకు కృషి చేయాలని కోరారు. పరిశ్రమలు కేవలం లాభాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, రైతులు, కార్మికులు, స్థానిక ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యకలాపాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**48 మిషన్లతో భారీ ఉత్పత్తి సామర్థ్యం**

శ్రీ చక్ర కాటన్ ఇండస్ట్రీలో మొత్తం 48 మిషన్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రతిరోజూ 3,000 క్వింటాళ్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు. భారీ ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా పత్తి పరిశ్రమ రంగంలో తమ సంస్థ ప్రత్యేక గుర్తింపు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

**రైతులకు స్థానికంగానే సౌకర్యాలు**

పత్తి రైతులు తమ ఉత్పత్తులను తీసుకెళ్లేందుకు దూర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితులను తగ్గించాలనే ఉద్దేశంతో దేగలమడుగులో పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు ప్రొప్రైటర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా పరిశ్రమ అందుబాటులో ఉండటం వల్ల రైతులకు రవాణా పరమైన ఇబ్బందులు తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**స్థానిక ప్రాంత అభివృద్ధికి దోహదం**

దేగలమడుగు ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు కావడం స్థానికంగా పారిశ్రామిక కార్యకలాపాల విస్తరణకు దోహదపడనుంది. రైతులకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ పరిశ్రమను ముందుకు తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడు గణేష్, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, సిపిఎం నాయకులు చింతలపూడి సాయి ,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, సీపీఐ మండల కార్యదర్శి కోమరి హనుమంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, దండు సురేష్, దండు నాగేశ్వరరావు, మండే నాగేశ్వరరావు, బోడ రమేష్, ఊకె నాగేశ్వరరావు, జనార్దన్, కృష్ణ, లక్ష్మి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వస్త్ర దానం చేసిన కుమారుడు

భూపాలపల్లి టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలానికి చెందిన చిరు వ్యాపారి అక్కినపల్లి శ్రీనివాస్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మల్లంపల్లి గ్రామంలో 50 మంది వృద్ధులకు, మహిళలకు వస్త్ర దానం , అన్నదానం నిర్వహించారు.. కార్యక్రమాల ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా తల్లిదండ్రుల పేరు మీద ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తానని ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాలవరపు సత్యనారాయణ, పడకంటి పురుషోత్తం, లంకెలపెల్లి రమేష్, రేగురి సురేష్, నర్సిన రమేష్, యాంసాని శ్రీనివాస్, యంసాని వెంకటేశ్వర్లు, దొడ్డ రాజు,నరేంద్రుల దామోదర్, పల్లెర్ల రవికుమార్ , గ్రామస్తులు, వృద్ధులు మహిళలు పాల్గొన్నారు..